శుక్రవారం
6.12.2025
సంపుటి : 22
సంచిక : 75
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## భారత్‌తో బంధం
# మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

## భారత్, రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి ➤ మిగతా 2లో..



## వెనుకబడిన పిల్లల విషయంలో
# ప్రత్యేక శ్రద్ధ

- జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం
- లోకేష్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు

## షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం

**పార్వతీపురం (నినాదం):** చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.


2

## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

- ఇండిగో సంక్షోభంపై దర్యాప్తునకు ఆదేశం
- సర్వీసుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు
- కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, (నినాదం) :**ఇండిగో సంక్షోభంపై విచారణకు కేంద్రం ఆదేశించింది. సంక్షోభం నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు వెంటనే కేంద్రం రంగంలోకి దిగింది. ➤ మిగతా 2లో..

## ఫీజు బకాయిలు పెట్టిన
# ఘనుడు జగన్

- పరకామణితో స్వామినే మోసం చేసారు
- మీకు తప్పకుండా శిక్ష పడుతుంది
- మంత్రి సంధ్యారాణి ఆవేదన

➤ మిగతా 2లో..




## పోలవరాన్ని సర్వనాశనం చేసిన బాబు

- 41 మీటర్లకే ఎత్తు పరిమితం చేయడం దారుణం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు

**గుంటూరు, (నినాదం):**పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. దాన్ని బ్యారేజీకే పరిమితం చేశారు.. 41 మీటర్లకే పూర్తి చేస్తుంటే కూటమి నేతలు ఏం చేస్తున్నారు?.. ➤ మిగతా 2లో..




## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే
# బాధ్యత

బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య

అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్


2



## నర్సంపేటలో రూ.532 కోట్ల
## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారు
- 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం
- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి చేస్తున్నాం
- ప్రజాపాలన విజయోత్సవ సభలో సిఎం రేవంత్ రెడ్డి
- పోటీపరీక్షలకు సిద్ధం కండి - త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం
- రాజకీయాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు
- నిరుద్యోగులకు సిఎం రేవంత్ కీలక సూచన

**వరంగల్, (నినాదం):**నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని.. త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని చెప్పారు. పంచాయితీ ఎన్నికల కోసం చదువుకున్న యువత సమయం వృధా చేసుకోవద్దని సూచించారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయొచ్చని.. వయోపరిమితి దాటితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలని.. చదువుకుంటేనే మీ పిల్లలు.. కుటుంబాలు బాగుపడతాయని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో ➤ మిగతా 2వలో..

## ఐదురుగు విద్యార్థుల మృతి


శోకసంద్రంలో కుటుంబాలు



చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది.

మిగతా 2వ పేజిలో..

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం



- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):**తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు ➤ మిగతా 2వలో..

## హిందువుల మనోభావాలు
# దెబ్బతీసిన జగన్

పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా

వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



మిగతా 2వ పేజిలో..

## గురువును దైవంగా భావించే
# సంస్కృతి మనది

- మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ
- చదువుకు మీడియం అడ్డంకి కాదు
- చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్

గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదల్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు.



**పల్నాడు, (నినాదం):** అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాద్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే ➤ మిగతా 2వలో..

## రంగంలోకి దిగిన కేంద్రప్రభుత్వం

నిర్వహణాపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా.. ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయాల్సిన నంబర్లు 011-24610843, 011-2469 3963, 096503-91859 అని తెలిపింది. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు నిర్ణయించినట్టు తెలిపింది. సంక్షోభానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. గత నాలుగైదు రోజులుగా ఇండిగో విమాన సర్వీసుల సామూహిక రద్దుతో తలెత్తిన సంక్షోభంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర విమానయాన శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండిగో సర్వీసుల్లో ఎక్కడ పొరపాటు జరిగింది, ఇందుకు బాధ్యులెవరనేది దర్యాప్తులో గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. భవిష్యత్తుల్లో ఇలాంటి అంతరాయాలు తలెత్తకుండా, ప్రయాణికులకు కష్టం కలకుండా చూస్తామని వివరించింది. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, పేషెంట్లు, ఇతరులు అ÷-జ్ఞ÷ంట్ అవసరాల కోసం ప్రయాణాలు సాగిస్తుంటారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సి ఉంటుందని పేర్కొంది. ÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి తిరిగి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నామని, మూడు రోజుల్లోగా పూర్తిగా పునరుద్ధిస్తామని తెలిపింది.కాగా, నలుగురు సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని కేంద్రం పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో ఫ్లైట్స్‌కు కలిగిన తీవ్ర అంతరాయం, ఇందుకు దారితీసిన పరిస్థితులపై కమిటీ దర్యాప్తు చేసి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించనుంది.

## ఐదురుగు విద్యార్థుల మృతి

**పల్నాడు, (నినాదం):** చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థుల కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాలలో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్, (నినాదం):** సాయిఈశ్వర్ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యతని బీఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కారు తుంగ్లు పొడవడాన్ని తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమార్చిన చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు,÷రిజన్, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.

### ఫిబ్రవరి 8 నుంచి 18వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**– అధికారులతో సమీక్షించిన ఇవో**

నంద్యాల: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. గత ఏడాది కంటే 30 శాతం ఎక్కువగా భక్తులకు శివరాత్రి ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తుల క్యూలైన్లు, మంచి నీరు, పారిశుద్ధ్యం, అటవీ ప్రాంతంలో నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఇక, ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి రోజు ప్రభుత్వం, పాగా లంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనున్నాయి. ఇక, ఫిబ్రవరి 16వ తేదీన శ్రీ మల్లిఖార్జున స్వామి అమ్మవారి రథోత్సవం ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు చర్చించారు. అయితే, 11 రోజుల పాటు వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం తెలిపింది.

# వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ

ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళుతున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళుతున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు.

పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

**న్యూఢిల్లీ, (నినాదం) :** టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులు తున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్- రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

**భారత్, రష్యాల శాంతిమార్గం**


పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్-రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా-రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# పోలవరాన్ని సర్వనాశనం చేసిన బాబు

ఇప్పుడు చంద్రబాబు, వారి కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రాలకి పళ్లు తోముతున్నారా? అని ప్రశ్నించారు. అమరావతిది అంతులేని కథ.. పోలవరం ది ముగింపు లేని కథగా మార్చారని ఆరోపించారు. పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంలాగా వాడుకుంటున్నారు.. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని ఉంది.. కానీ, డబ్బులు కొట్టేయటానికి ఆ ప్రాజెక్టును ఏపీకి బదలాయించుకున్నారు.. కాఫర్ డ్యాం కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారు.. అది కొట్టుకు పోవటంతో వెయ్యి కోట్ల నష్టం జరిగిందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. అయితే, స్పిల్ వే నిర్మిస్తే డబ్బులు రావని దాన్ని వదిలేశారు.. జగన్ హయాంలోనే స్పిల్ వే, కాఫర్ డ్యాంల నిర్మాణాలు పూర్తి చేశారని మాజీ మంత్రి అంబటి అన్నారు. 2013-14 రేట్ల ప్రకారం పోలవరం కడతానని చంద్రబాబు చెప్పారు.. కానీ, అది పూర్తి కాదని జగన్ కేంద్రంతో మాట్లాడి 2017-18 ధరల ప్రకారం నిర్మాణానికి అంగీకరించేలా చేశారు.. తొలిదశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉంది.. ఎన్నికలకు ముందు చంద్రబాబు కుట్ర పన్నినప్పుడు ఆ నిధులు రాకుండా చేశారు.. మొదటి దశకే 41.5 కు మాత్రమే పోలవరాన్ని పరిమితం చేశారు.. రెండోదశ అయిన 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మాణం జరగటం లేదు.. అది పూర్తయితేనే ఉత్తరాంధ్రకు నీరు వెళ్తుంది.. పోలవరాన్ని ఇప్పుడు బ్యారేజీకే పరిమితం చేశారని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. ఇక, జగన్ కొన్ని వేల స్కూళ్లను నాడు-నేడు కింద బాగు చేశారని వైసీపీ నేత రాంబాబు పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన బెంచీల మీద కూర్చుని చంద్రబాబు విమర్శించారు.. సినిమా సెట్టింగ్ మాదిరి సెట్ చేసినా, అందులో పెట్టినవన్నీ జగన్ ఇచ్చిన బెంచీలు, కుర్చీలే.. లోకేష్ విద్యా శాఖామంత్రిగా ఏ పనీ చేయలేదు.. హోంమంత్రి అనిత చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వారాంతంలో ఎక్కడ ఉంటున్నారు? అని ప్రశ్నించారు. అసలు వీరికి హెడ్ క్వార్టర్ ఏది?.. చంద్రబాబు ఇప్పటికీ అమరావతిలో ఎందుకు ఇల్లు కట్టుకోలేదు?.. హైదరాబాదులోని ఇంట్లోకి పవన్ కి తప్ప మరెవరికీ ప్రవేశం లేదు.. ధాన్యం కొనుగోలు చేయటం చేతగాని మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా జగన్ ని విమర్శిస్తున్నాడు.. రేషన్ బియ్యంలో కమిషన్లు దండు కుంటున్నారు.. షిప్‌ని సీజ్ చేశారా? రేషన్ మాఫియాని అరికట్టారా? అని అంబటి రాంబాబు అడిగారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

## గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



అమరావతి: చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

నెల్లూరు:జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## నర్సంపేటలో రూ.532 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.508 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. వరంగల్ పర్యటనకు వస్తే స్ఫూర్తి కలుగుతుందన్నారు. పోరాట యోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని.. కానీ గత పాలకులు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నరు.. కార్లు కొన్నారు.. పదేండ్లు పాలించిన వాళ్లే ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు పదేండ్లలో ఏమీ రాలేదన్నారు. వరి వేస్తే ఉరి అని ఆనాడు కేసీఆర్ అన్నారు.. కానీ మేం సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దుక్కిదున్నే ప్రతి రైతుకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని.. ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. రెండేండ్ల క్రితం గడీలను కూల్చి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. పదేండ్లు దోచుకున్న వారి గడీలకు కరెంటు పీకేశామన్నారు. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు స్టార్ట్ చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులోపు మమునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తి అవుతుందని చెప్పారు. పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించాడా అని ప్రశ్నించారు. విదేశాలలో చదువుకున్నామని పొడుగుపోడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలనే సోయి ఎందుకు లేదని నిలదీశారు.

## Chola — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

**రుణగ్రహీతకు నోటీసు**

**అమ్మకపు ప్రకటన (ప్రైవేట్ ఒప్పందం ద్వారా)సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(5) మరియు (6) క్రింద) # (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6 క్రింద)**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏముున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(5) మరియు (6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైనీ(లు)కు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ లో అందించిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / వేలం తేది |
|---|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం(లు): HL22HBD000084153<br>1. శ్రీ/శ్రీమతి మొహమ్మద్ ఆసిఫ్<br>2. శ్రీ/శ్రీమతి జరీనా బేగం<br>చిరునామా: ఇంటి నెం. 6-173, రామ్‌నగర్ కాలనీ, షాద్‌నగర్, చాతన్‌పల్లి ఫరూఖ్ నగర్ మండలం, చాతన్‌పల్లి రైల్వే గేట్, షాద్‌నగర్, తెలంగాణ - 509216. ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 111, సర్వే నెం. 692, గణేష్ నగర్ కాలనీ, నివాసం, చాతన్‌పల్లి శివారు గ్రామం, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 509216. | 10.12.2024 నాటికి రూ. 35,45,575/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, షాద్‌నగర్ మున్సిపాలిటీ, చాతన్‌పల్లి గ్రామం, గణేష్ కాలనీ వద్ద సర్వే నెం. 692 లో 125.0 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 111లో గల గ్రౌండ్ ఫ్లోర్ చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి స్లాబ్ గృహము యావదాస్తి. ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 110, దక్షిణం: ప్లాట్ నెం. 112, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 97. | భౌతిక | రూ. 32,00,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షలు మాత్రమే)<br>26.12.2025 |

* చెల్లింపు తేది మరియు/లేదా రుణ బకాయి వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.

తేది: 05.12.2025
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

---

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE-CUM ADDL. CHIEF JUDICIAL MAGISTRATE, M-M DISTRICT AT: KUSHAIGUDA
O.S. No. 851 OF 2025

BETWEEN:
Sri Neelam Mallesh ...Plaintiff
AND
The Tahsildar Uppal Mandal & all concerned ...Defendants

To,
All Concerned,
Please take notice that the above name, Plaintiffs had filed the above suit for declaration of Legal Heirs of Late. D.Balamani. Therefore, All Concerned/Defendant No. 2 are here by informed that the above suit is coming up for appearance/objections if any to be filed in the above suit. If any person/persons having any right /claim or interest wat so ever they may do so by appearing either in person or through an advocate on 29-12-2025 at 10.30 am before the above-mentioned court failing which the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

All that plot no.176 admeasuring 100 Sq.yards or 83.6 Sq.mts in Sy No.46 & 48 situated at Meerpet Village, Uppal Revenue Mandal, Kapra Municipality Ernest While Ranga Reddy District (Now Medchal Malkajgiri District) Under S.R.O Uppal and bounded on:
North By : Plot No.176 part,
South By : Plot No. 177,
East By : Plot No.172;
West By : 20' Wide Road.
(HEREINAFTER REFERRED TO AS THE SUIT SCHEDULE PROPERTY)

B.PREMHARI GOUD
G.MONICA
...Advocates
Nirvana Law Chambers
#3-4-98/202, New Narasimha Nagar, Mallapur, Nacharam, Hyderadad-500076.
Email id:advocateprem1925@gmai.com
#9110770780, # 996670044

---

## SMFG Grihashakti — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పొరూర్, చెన్నై-600116, టిఎన్.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు, రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | LAN No. 605639211859804<br>1) కంచర్ల రాకేష్<br>2) రాకేష్ షీప్ ఫార్మ్ ప్రతినిధిగా దాని యజమాని కంచర్ల రాకేష్<br>3) కంచర్ల లక్ష్మీ | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్‌వో) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా హన్మకొండ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలో హన్మకొండ జిల్లా, ఖాజీపేట మండలం, మడికొండ గ్రామంలోని సర్వే నం.1026లోని 135.50 చ.గ.లు లేదా 113.29 చ.మీ.ల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్‌లోని ఆస్తి యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం** : 25' వెడల్పు రోడ్, **దక్షిణం** : ఇం.నెం.30-2-385/3, అనంత రోడ్డు, **తూర్పు** : సిహెచ్. కరుణకార్ ఖాళీప్లాట్, **పడమర** : ఇతరుల భూమి. | 11.09.2025<br>రూ.16,40,023.45 (రూపాయలు పదహారు లక్షల నలభై వేల ఇరవై మూడు మరియు పైసలు నలభై ఆరు మాత్రమే) | 03.12.2025 |
| 2. | LAN No. 607339511179182<br>1) షేక్ అబ్దుల్ సాబీర్,<br>2) ఫర్జాన బేగం<br>3) ఎస్ఆర్ బోర్ వెల్స్ | నిజామాబాద్ ఎస్ఆర్‌ఓ, ఆర్మూర్ మున్సిపాలిటీ మరియు జిల్లా, ఆర్మూర్ టౌన్ మరియు మండలం వద్ద ఉన్న 1493.22 చ.అ.ల సిటి రూఫ్ కట్టుబడి ప్రదేశము మరియు 2338.12 చ.అ.లు లేదా 259.79 చ.గ.లు లేదా 217.21 చ.మీ.ల మొత్తం ఇంటి స్థల విస్తీర్ణము, మున్సిపల్ డి.నెం. 1-7-61 మరియు 1-7-62 గల సిటి రూఫ్ నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్, లేన్ మరియు బాదర్ బేగం షెడ్, దక్షిణం: ఖలీద్ బిన్ అమీర్ యొక్క ఇం.నెం. 1-7-63 మరియు హస్మద్ బీన్ అమీర్ యొక్క ఇల్లు, తూర్పు: లేన్, పడమర: డి.కృష్ణ యొక్క ఇల్లు. | 11.09.2025<br>రూ.19,42,872.73 (రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మరియు పైసలు డెబ్బై మూడు మాత్రమే) | 03.12.2025 |

ప్రదేశం: వరంగల్, నిజామాబాద్, తెలంగాణ
తేది : 03.12.2025

సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

---

# ప్రజా సేవ కోసమే సర్పంచ్ పదవి



**సిద్దిపేట(కొండపాక)నినాదం :** సర్పంచ్ పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చినట్లు ఖమ్మం పల్లి సర్పంచ్ అభ్యర్థి మంద శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పల్లి ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటూ, సేవ చేస్తానని ప్రజలందరి దీవెనలు ఉండాలని తనకు ఓటేసి భారీ మెజార్టీ తో సర్పంచ్ గా గెలిపించాలని కోరారు.ం

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
KARIM NAGAR - CVRN ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 10.03.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground floor, Building No.3-7-3, Seven Hills, CVRN Road, Beside Renee Multispecialty Hospital, Karimnagar, Karimnagar District, Telangana State, Pin – 505001.
Ph: 08782235356/09188904317/ 09567174341
Email: mgkar2260@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
HANMAKONDA - NAIM NAGAR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.03.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground floor, Building No.5-10-108/A, VMR Mayuri Mall, Naim Nagar, Hanamkonda District, Telangana State, Pin – 506001.
Ph – 08702421176 / 09188904316.
Email: mghan2257@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
KARIM NAGAR - MANKAMMA THOTA
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 09.03.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground floor, Building No.10-01-65, Mankammathota, Ramnagar, Karimnagar District, Telangana State, Pin - 505001
Ph: 08782268011/09188904320/ 09567174047
Email: mgman2335@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# స్వయం ఉపాధితో యువత రాణించాలి




**మహేశ్వరం, డిసెంబర్ 5 (నినాదం) :** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు, శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బాలా పూర్ మండలం బడంగ్ పేట్ పరిధిలోని ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన ద గోల్డెన్ అవర్ ప్రైవేట్ థియేటర్స్ ఈవెంట్స్ అండ్ మేనేజ్మెంట్ ను మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ముఖ్యా కిరణ్ రెడ్డి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నాణ్యమైన అన్ని రకాల ఈవెంట్స్ ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక సేవలు ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినప్పుడే వినియోగదారులు ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సిబ్బంది కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ
# అభివృద్ధికై కృషిచేస్తా
### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్5 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు అభ్యర్థనలు, వినతుల అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లా పూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అందజేతే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా
# మౌలిక వసతులు కల్పనకు కృషి
### పిసిఎస్ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆదర్శ్ నగర్ కాలనీలో అభివృద్ధిలో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి మేరకు కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము, సీసీ కెమెరాల ఏర్పాటు పనులకు ఎస్డిఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తం రూ.10,00 ,000 మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి చేపట్టి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆదర్శ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని అన్నారు. సీసీ కెమెరాల ను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, కాలనీలలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. కాలనీ వాసులు ముందుకు వచ్చి కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించుకోవడం కాలనీ లో చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రతి కాలనీలో,బస్తీలో ఇలాంటి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంవలన దొంగ తనాలు, నేరాలు జరిగినప్పుడు పోలీసులకు నేరస్తులను గుర్తించడంలో ఎంత గానో ఉపయోగపడుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ రామస్వామి యాదవ్, జి. వి రావు, తంబీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

---

## Union Bank of India — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

A Government of India Undertaking

బ్రాంచ్ కార్యాలయం: గుల్బర్గా ESIC హాస్పిటల్ ఎదురుగా, 1వ అంతస్తు, సెడం రోడ్, భాగ్యనగర్-కలబురగి.

**స్వాధీనతా ప్రకటన** {సెక్షన్ 13(4)} (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించు కొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భాగ్యనగర్-గుల్బర్గా బ్రాంచ్ (31042)**, ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 04.08.2025** ప్రకారము **రుణగ్రహీత : 1. మెస్సర్స్ శివమ్ సర్వీస్ సెంటర్, దాని భాగస్వాముల ద్వారా 1. శ్రీ విక్రమ్ పాటిల్ & శ్రీమతి ప్రేమలా షెరికర్,** సర్వే నెం.56, 4 కుస్నూర్ విలేజ్, భాగ్యనగర్ సేడం రోడ్, ESIC హాస్పిటల్ దగ్గర కలబురగి-585106, **2. శ్రీ విక్రమ్ పాటిల్ తండ్రి వైజనాథ్ పాటిల్ (రుణగ్రహీత/భాగస్వామి)** నివాసం: ఇం.నం. ఎంబిజి-4, (కార్పొరేషన్ నం. 11-1220/105 /5), ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక-585103, **3. శ్రీమతి ప్రేమలా షెరికర్ భర్త శివానంద్ (రుణగ్రహీత/భాగస్వామి)** నెం.13-3-585, 1వ అంతస్తు, లక్ష్మీ నారాయణ నగర్, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, **4. డాక్టర్ బసవేశ్ పాటిల్ తండ్రి వైజనాథ్ పాటిల్, (గ్యారంటర్)** నివాసం: ఇ/11/5938, శాంతి నగర్, గుల్బర్గా, కలబురగి, కర్ణాటక-585103, **5. శ్రీ గౌతమ్ పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్, (శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ చట్టబద్ధ వారసులు) (హామీదారు)** నివాసం ఇం.నం. ఎంబిజి-4, (కార్పొరేషన్ నం. 11-1220/105/5) ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక -585103. **6. శ్రీ భారతి తండ్రి వైజనాథ్ పాటిల్, (శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ చట్టబద్ధ వారసులు) (హామీదారు)** నివాసం ఇం.నం. ఎంబిజి-4, (కార్పొరేషన్ నం. 11-1220/105/5) ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక-585103. **7. మిస్. ఆరతి తండ్రి వైజనాథ్ పాటిల్, (శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ చట్టబద్ధ వారసులు) (హామీదారు)** నివాసం ఇం.నం. ఎంబిజి-4, (కార్పొరేషన్ నం. 11-1220/105/5) ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక-585103. వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది 20-07-2025 నాటికి రూ. 30,15,688.28 (రూపాయలు ముప్పై లక్షల పదిహేను వేల ఆరు వందల ఎనభై ఆరు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)** నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 02 డిసెంబర్, 2025న స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భాగ్యనగర్ గుల్బర్గా బ్రాంచ్ (31042)** వారికి రుణగ్రహీతల నుండి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 30,15,686.28 (రూపాయలు ముప్పై లక్షల పదిహేను వేల ఆరు వందల ఎనభై ఆరు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు 31.07.2025 నుండి దానిపై తదుపరి వడ్డీ ఖర్చులు క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ :**
కలబురాగి, శాంతి నగర్, కెహెచ్‌బి బ్రహ్మపూర్‌లో, సుమారు 1800 చ.అ. విస్తీర్ణం, ఇం.నెం. 11-1220/ 105/5, ఇం.నెం. 4 ఎంబిజి (ఎన్‌హెచ్), ఉన్న నివాస భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యొక్క యావత్తు. సరిహద్దులు : తూర్పు: కాలనీ రోడ్డు, పడమర: ప్రస్తుతం ఉన్న రోడ్డు, ఉత్తరం: ఇం.నెం. 03 ఎంబిజి, దక్షిణం: ఇం.నెం.05 ఎంబిజి.

తేది: 02.12.2025,
ప్రదేశం: కలబురగి,

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

---

## बैंक ऑफ़ इंडिया BOI బ్యాంక్ ఆఫ్ ఇండియా — ఖైరతాబాద్ బ్రాంచ్

గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**డిమాండ్ నోటీసు**

14.11.2025న పంపబడిన రిజిస్టర్డ్ 13(2) నోటీసు తిరిగి వచ్చినందున మేము వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

దిగువవారికి, **దరఖాస్తుదారు: శ్రీ మచ్చ వేణుగోపాల్ రెడ్డి,** ఇంటి నెం. 21 49 15 4, 1వ అంతస్తు పోర్షన్ 1, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ, ఇండియా - 500039. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి కాపెర శ్రీలత,** ఇంటి నెం. 21 49 15 4, 1వ అంతస్తు పోర్షన్ 1, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, తెలంగాణ, ఇండియా - 500039.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం **రూ. 40,00,000/-.** ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మరియు వాటికి చెల్లించవలసిన బకాయిలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావలసిన బకాయిలు |
|---|---|---|
| గృహ రుణము (860975110000675) | రూ. 93,75,000.00 | రూ. 93,19,056.56 ప్లస్ సాలుకు 10.50% వంతున 13.11.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారి వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పైన తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తులు/ఆస్తుల వివరాలు).
ఎస్.ఆర్.ఓ. ఘట్‌కేసర్ క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, ఘనాపూర్ గ్రామ పంచాయతీ, ఏదులాబాద్ గ్రా॥, ఘనాపూర్ హామ్లేట్, "స్ఫటిక లింగేశ్వర్ రెసిడెన్సీ" వద్ద సర్వే నెం. 1106 లో 62 చ॥గ॥లు లేదా 155.49 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 11, 124 చ॥గ॥ల విస్తీర్ణము మరియు ప్లాట్ నెం. 12 దక్షిణ భాగము యావదాస్తి. ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 12 ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 12, తూర్పు: ప్లాట్ నెంలు. 26 & 27, పడమర: 30' వెడల్పు రోడ్డు.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **03.09.2025** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి **రూ. 93,19,056.56** మరియు సాలుకు **10.50%** వంతున తదుపరి వడ్డీ + **13.11.2025** నుండి వర్తింపుతో నెలవారి వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున **2.00%** అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన గృహ **రుణ ఖాతా నెం. (860975110000675)**లోని ఖర్చులతో బ్యాంకుకు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణ బకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీచేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూరీ మరియు వ్యయ ప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావలసిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాలవ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగీక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలసిన అవసరం లేదు.


తేది: 14.11.2025
ప్రదేశం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ఖైరతాబాద్ బ్రాంచ్

---

## ఏఎస్ రావునగర్ పరిధిలో సందడిగా
# మొదలైన డైమండ్ జ్యువెలరీ షో








**ఏఎస్‌రావు నగర్, డిసెంబర్5 (నినాదం):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆభరణాల సంస్థ జోయ్ అలుక్కాస్ జ్యువెలరీ షో అబ్బురపరిచే ఆభరణాల డిసెంబర్ 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు కాప్రిలోని ఎరిని ఆఫర్ తో ప్రజల ముందుకు వచ్చిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జోయ్ అలుక్కాస్ షోరూమ్ లో వజ్రాభరణాలు కెంపులు తదితర హస్తకళలు ఆభరణాలు గ్యారెంటీకి మన్నికకు పేరు ఎన్నిక గలవని తెలిపారు. ఆధునిక సాంప్రదాయ డిజైన్లు, విలాసవంతమైన, వివాహ వేడుక లకు, ఫంక్షన్లకు, తదితర శుభకార్యాలకు జోయాలుక్కాస్ వారి వజ్రాభరణాలు పేరెన్నిక కలవని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ ... డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాభరణాల శాశ్వత ఆకర్షణకు డిజైన్ల పరిపూర్ణతకు ప్రజలకున్న విశ్వాసం అని, నాణ్యతకు మన్నికకు పేరున్న గల ఆభరణాలు అంటే జోస్ ఆ లుకాస్ ఆభరణాలే గుర్తుకు వస్తాయన్నారు. ఆభరణాల వైభవాన్ని ఏఎస్ రావు నగర్ శాఖకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని పండగ సీజన్లో నిర్వహించిన ప్రదర్శన అమ్మకం నమ్మికకు మారుపేరు అన్నారు. ఈ సంద రాన్ని పురస్కరించుకొని లక్ష అంతకంటే ఎక్కువ ఆభరణాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఉచిత బంగారు జ్ఞానం బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో, షోరూం సిబ్బంది, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

## LIC HFL — ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HOUSING FINANCE LTD

బ్యాక్ ఆఫీస్, 201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్, మాదాపూర్, హైటెక్ సిటీ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500081. ఫోన్ నెం. 040-40052223

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీజు జారీ చేయడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మీ అభ్యర్థన మేరకు (ఈ క్రింద తెలిపిన కాలం నెం. 2లోని వ్యక్తులకు) **ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు కాలం నెం. 3లో పొందుపర్చిన వివరముల ప్రకారం షెడ్యూల్ ఆస్తులపై హౌసింగ్ లోన్ మంజూరు చేయడమైనది. **ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మీ రుణ ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు జారీ చేసిన సూచనలు అనుసరించి నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. ఇందుకు సంబంధించి బకాయి చెల్లించమని కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిన **డిమాండ్ నోటీసులు** బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున సదరు నోటీసును ఈ పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేయుచున్నాము.

ఒక వేళ మీరు (ఈ క్రింద తెలిపిన కాలం నెం. 2లోని వ్యక్తులు) SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద తెలిపిన విధంగా కాలం నెం. 4లోని బకాయి మొత్తమును & భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలతో సహా ఈ నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే **ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి SARFAESI యాక్ట్ మరియు వర్తించు ఇతర నిబంధనలలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు. **ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు చట్టములోని ఏదైనా ఇతర నిబంధనల క్రింద అవసరమని భావిస్తే సదరు ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా, నిష్పక్షపాతముగా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు & చిరునామాలు | తనఖాపెట్టిన ఆస్తులు | రావలసిన బకాయి మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 1) శ్రీ ఎస్. సెంథిల్ నాథన్ (దరఖాస్తుదారు) తండ్రి శ్రీ వై. షణ్ముగ సుందరం, ఫ్లాట్ నెం. 304, కృష్ణ రెసిడెన్సీ, మదీనగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500 050.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ ఎస్. సెంథిల్ నాథన్, జెఇ క్యాపిటల్ ఇంట్. సర్వీసెస్, నెం. 14-45, ఐడిఎ ఉప్పల్, ఎన్‌జిఆర్‌ఐ ఎదురుగా, హబ్సిగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500 039.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ ఎస్. సెంథిల్ నాథన్, ఫ్లాట్ నెం. 210, 2వ అంతస్తు, సి.బి.ఆర్.ఇ ఎస్టేట్స్, హఫీజ్‌పేట్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 072.<br>**రుణ ఖాతా నెం. 17064304822**<br>**డిమాండ్ నోటీసు తేది: 12.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 20924/2006 తేది: 19.10.2006 ప్రకారం శ్రీ ఎస్. సెంథిల్ నాథన్ కు చెందియుంది రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, హఫీజ్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 116, 117, 118 మరియు 161 భాగములలో ఎ. 3-00 గుంటలలో 25 చ॥గ॥ల భూమి విస్తీర్ణముతో "సి.బి.ఆర్. ఎస్టేట్స్" పేరు మరియు శైలితో గుర్తించబడిన కార్ పార్కింగ్ నివాస కాంప్లెక్స్‌లో 1300 చ॥అ॥ల బిల్టప్ ఏరియా విస్తీర్ణము, బ్లాక్ నెం. 2లోని రెండవ అంతస్తులో గల నివాస ఫ్లాట్ నెం. 210 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 209, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. | తేది: 10.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 14,53,493.93 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 2 | 1) శ్రీమతి ఫర్హానా బేగం (దరఖాస్తుదారు) తండ్రి శ్రీ మొహమ్మద్ దస్తగిరి, డి.నెం. 6624, ఆర్.నెం. 10, బిహెచ్ఇఎల్ మెట్రో ఎన్‌క్లేవ్, బీరంగూడ, సంగారెడ్డి, తెలంగాణ- 502 032.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి ఫర్హానా బేగం, ఇంటి నెం. 4-150/6, గోకుల్ నగర్, పటాన్‌చెరు మునిసిపాలిటీ, పటాన్‌చెరు మం॥, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 502319.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి ఫర్హానా బేగం, సీనియర్ లోన్ డాక్యుమెంటేషన్ ప్రాసెసర్, వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధురా నగర్ కాలనీ, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ- 500032.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి ఫర్హానా బేగం, ఫ్లాట్ నెం. 306, 3వ అంతస్తు, ముత్యం, ప్లాట్ నెంలు. 87/పి, 87/పి (పడమటి వైపు) & 88, సూర్య వంశీ లేఅవుట్, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మం॥, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502 302.<br>**రుణ ఖాతా నెం. 71270003508**<br>**డిమాండ్ నోటీసు తేది: 12.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 30541/2022 తేది: 29.08.2022 ప్రకారం శ్రీమతి ఫర్హానా బేగం కు చెందియుంది రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, సంగారెడ్డి, జెడ్.పి. సంగారెడ్డి, ఎం.పి. పటాన్‌చెరు, టి.ఎస్., సంగారెడ్డిజిల్లా, జి.పి. ఇస్నాపూర్ క్రింద, పటాన్‌చెరు మం॥, ఇస్నాపూర్ గ్రా॥ లోని "సూర్య వంశీ లేఅవుట్" వద్ద సర్వే నెం. 386లో మొత్తం 1066 చ॥గ॥ల విస్తీర్ణములో 35.5 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 87/భాగము, 87/భాగము (పడమటి వైపు భాగము) మరియు 88 లపై నిర్మించబడిన 770 చ॥అ॥ల బిల్టప్‌ఏరియా కామన్ ఏరియాలు కలుపుకొని మరియు కార్ పార్కింగ్‌తో సహా పార్కింగ్ పైకప్పు ఆర్‌సిసి తో కప్పబడి ప్రణాళికలో చూపబడిన "ముత్యం" గా పిలువబడే 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 306 యావదాస్తి. **సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం. 385, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 87/భాగము, పడమర: ప్లాట్ నెం. 89. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. | తేది: 10.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 27,45,117.24 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 3 | 1) శ్రీ తాటిపల్లి మదన్ మోహన్ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ లేట్ మధుసూధన్ రావు, ఇంటి నెం. 18-360/1, మల్లికార్జున నగర్, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500047.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ తాటిపల్లి మదన్ మోహన్, యజమాని: మెస్సర్స్ సంతోష్ డ్రెస్సెస్, ఇంటి నెం. 12-5-35/బి/4, నాజ్ హోటల్ ఎదురుగా, తార్నాక, సికింద్రాబాద్, తెలంగాణ-500 017.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ తాటిపల్లి మదన్ మోహన్, ఫ్లాట్ నెం. 403, 4వ అంతస్తు, ద్వారక, ప్లాట్ నెం. 6 (భాగము), విజయపురి, సౌత్ లాల్లాగూడ, సికింద్రాబాద్,తెలంగాణ- 500 010.<br>2) శ్రీమతి తాటిపల్లి సంతోషి (సహ-దరఖాస్తుదారు), భర్త శ్రీ టి. మదన్ మోహన్, ఇంటి నెం. 18-360/1, మల్లికార్జున నగర్, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 047.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి తాటిపల్లి సంతోషి, ఎడిటర్- 50721, ప్రొడక్షన్, సి బి సిస్టమ్స్, 10వ అంతస్తు వేగా తేవ్, ప్లాట్ నెం. 17, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081. ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి తాటిపల్లి సంతోషి, ఫ్లాట్ నెం. 403, 4వ అంతస్తు, ద్వారక, ప్లాట్ నెం. 6 (భాగము), విజయపురి, సౌత్ లాల్లాగూడ, సికింద్రాబాద్, తెలంగాణ-500 010.<br>**రుణ ఖాతా నెం. 710300000485**<br>**డిమాండ్ నోటీసు తేది: 12.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1900/2011, తేది: 16.11.2011 ప్రకారం శ్రీ తాటిపల్లి మదన్ మోహన్ & శ్రీమతి సంతోషి తాటిపల్లి లకు చెందియుండి తెలంగాణ, సికింద్రాబాద్, సౌత్ లాల్లాగూడ, విజయపురి వద్ద మొత్తం భూమి 760 చ॥గ॥లు లేదా 635.36 చ॥మీ॥లలో 50.67 చ॥గ॥లు లేదా 42.36 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 6 (భాగము)లో ఆవరణల నెం. 12-5-4/1లో నిర్మించబడిన "ద్వారకా" అను భవనము నందు 1100 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని మరియు కార్ పార్కింగ్ ఏరియా)గల 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 403 యావదాస్తి. సరిహద్దులు: **భూమి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు,పడమర: 15'-0" లేన్. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 401, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఫ్లాట్ నెం. 402, పడమర: ఖాళీ ప్రదేశం. | తేది: 11.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 6,90,291.55 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 4 | 1) శ్రీ మోహన్ బాబు కనికంటి (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ రమేష్ బాబు కనికంటి, ఎఫ్.నెం. జి3, ప్లాట్ నెంలు. 21, 22, జితేంద్ర సాయి నిలయం, రోడ్ నెం. 3, బండారి లేఅవుట్, నిజాంపేట్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500 090.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ మోహన్ బాబు కనికంటి, యజమాని: ఎల్ కె ఇంజినీరింగ్ వర్క్స్, ఇంటి నెం. 6-2-102/1, షిరిడీ సాయిబాబా కాలనీ, బాలానగర్, సాయిబాబా ఆలయం దగ్గర, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500 042.<br>2) శ్రీమతి కనికంటి అర్చన (దరఖాస్తుదారు), భర్త శ్రీ మోహన్ బాబు కనికంటి, ఎఫ్.నెం. జి3, ప్లాట్ నెంలు. 21, 22, జితేంద్ర సాయి నిలయం, రోడ్ నెం. 3, బండారి లేఅవుట్, నిజాంపేట్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500 090.<br>**రుణ ఖాతా నెం. 710100027205/ 710100027328**<br>**డిమాండ్ నోటీసు తేది: 10.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 422/2008 తేది: 09.01.2008ప్రకారం శ్రీ కె. మోహన్ బాబు కు చెందియుండి రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, నిజాంపేట గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 295లో ప్లాట్ నెంలు. 21 & 22 పై "జితేంద్రాస్ సాయి నిలయం"అను భవనములో 400 చ॥గ॥లలో 27 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు గ్రౌండ్ ఫ్లోర్‌లో 1065 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) ప్లింత్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలంలోని ఫ్లాట్ నెం. జి-3 యావదాస్తి. **సరిహద్దులు: భూమి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 23, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 19 & 20, పడమర: 40' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నెం. జి-3 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ స్థలం & రోడ్డు, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: ఖాళీ స్థలం & రోడ్డు. | తేది: 10.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 31,17,071.99 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 5 | 1) శ్రీమతి భార్గవి రుద్రవెల్లి (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి శ్రీ వెంకటేష్ చారి రుద్రవెల్లి, ఇంటి నెం. 6-3-295, న్యూ భోయిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500003.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి భార్గవి రుద్రవెల్లి మెస్సర్స్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బి-ఎస్‌డిబిఐ ఎస్‌డి & 2, సర్వే నెం. 257పి, ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, తెలంగాణ-501510.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి భార్గవి రుద్రవెల్లి, ఇంటి ప్లాట్ నెం. 27 దక్షిణ భాగము మరియు 28 ఉత్తర భాగము, "తేజ శ్రీ హోమ్స్", ప్రతాప్‌సింగారం గ్రామం మరియు జిపి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ- 500088.<br>2) శ్రీ రోషిల్ నూచికత్ (సహ-దరఖాస్తుదారు) తండ్రి నూచికత్ చలత్ రాజన్, ఇంటి నెం. 6-3-295, కొత్త భోయిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500003.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ రోషిల్ నూచికత్ మెస్సర్స్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బి-ఎస్‌డిబిఐ ఎస్‌డి & 2, సర్వే నెం. 257పి, ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, తెలంగాణ-501510.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ రోషిల్ నూచికట్, ఇంటి ప్లాట్ నెం. 27 దక్షిణ భాగము మరియు 28 ఉత్తర భాగము, "తేజ శ్రీ హోమ్స్", ప్రతాప్‌సింగారం గ్రామం మరియు జిపి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ- 500088.<br>**రుణ ఖాతా నెం. 7006030000349**<br>**డిమాండ్ నోటీసు తేది: 07.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5821/2024 తేది: 21.06.2024 ప్రకారం శ్రీమతి భార్గవి రుద్రవెల్లి కి చెందియుండి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, ప్రతాప్‌సింగారం గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, "తేజశ్రీ హోమ్స్" వద్ద సర్వే నెంలు. 166, 166ఎ,168/ఎ, 168/ఎఎ, 169/ఎ, 169/ఎఎ, 170, 171, 172, 172/ఎ, 172/ఇ, 173, 174, 175, 180 లలో మొత్తం 123 చ॥గ॥లు లేదా 102.8 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసితో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 626.23 చ॥అ॥లు కలిగిన ప్లాట్ నెంలు. 27 దక్షిణ భాగము మరియు 28 ఉత్తర భాగము (విఎల్‌టిఎన్ నెం. 321005500074)లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 27 ఉత్తర భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 28 దక్షిణ భాగము, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. | తేది: 07.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 58,96,751.21 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 6 | 1) శ్రీ వరద రాజు గదిరాజు (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి శ్రీ సుబ్బ రామరాజు, ఇంటి నెం. 14-1-211/568/7, విఆర్‌సి నిలయం, పర్వత్ నగర్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500018.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ వరద రాజు గదిరాజు, శాంక్టమ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 305, 3వ అంతస్తు, భాను ఎన్‌క్లేవ్, సుందర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500038.<br>ఇంకా ఇక్కడ కూడా: శ్రీ వరద రాజు గదిరాజు, ఫ్లాట్ నెం. 101, 1వ అంతస్తు, ఎం.వై.జె. ఆర్కేడ్, సర్వే నెం. 203/ఎ, బాగ్ హయత్ నగర్ గ్రామం, డాక్టర్స్ కాలనీ దగ్గర, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ -501505.<br>**రుణ ఖాతా నెం. 7001180003989**<br>**డిమాండ్ నోటీసు తేది: 07.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3221/2025 తేది: 09.06.2025 ప్రకారం శ్రీ వరద రాజు గదిరాజు కు చెందియుండి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ క్రింద, హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 4 క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ రెవెన్యూ మం॥, బాగ్ హయత్‌నగర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 203/ఎలో మొత్తం భూమి విస్తీర్ణము 608.11 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 508.44 చ॥మీ॥లలో 60 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 50.16 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము గల అనుపాత అవిభాజ్యవాటా మరియు వడ్డీతో కలిపి ఖాళీ భూమి యొక్క ఉత్తర భాగంలో నిర్మించబడిన 1435 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని మరియు బాల్కానీలు) మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలిగి "ఎం.వై.జె. ఆర్కేడ్"లోని మొదటి అంతస్తులో సగం పూర్తైన నివాస ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: **మొత్తం భూమి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 203/ఎలోని ఖాళీ భూమి యొక్క దక్షిణ భాగము, తూర్పు: పొరుగువారి ఇంటి నెం. 4-9-6/4, పడమర: సర్వే నెం. 203/ఎలోని భూమి మరియు పొరుగువారి భూమి.<br>**1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 101 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్, స్టెయిర్‌కేస్ మరియు లిఫ్ట్, ఆ తరువాత ఫ్లాట్ నెం. 102, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | తేది: 07.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 69,12,251.17 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |
| 7 | 1) శ్రీమతి దుంపల అనిత (దరఖాస్తుదారు), భర్త శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఇంటి నెం. 1-8-12/18, వీధి నెం. 8, హబ్సిగూడ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ- 500 007.<br>ఇక్కడ ఇక్కడ కూడా: శ్రీమతి దుంపల అనిత, మేనేజింగ్ పార్ట్‌నర్, శ్రీ వెంకట రమణ హెవీ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, సి-7(పి), ఐడిఎ ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ- 500 039.<br>ఇక్కడ ఇక్కడ కూడా: శ్రీమతి దుంపల అనిత, ఇంటి ప్లాట్ నెం. 29, సర్వే నెంలు. 47 పి & 48, బోడుప్పల్ గ్రామం, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500 084.<br>2) శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి (సహ-దరఖాస్తుదారు), తండ్రి లేట్ శ్రీ డి మల్లా రెడ్డి, ఇంటి నెం. 1-8-12/18, వీధి నెం. 8, హబ్సిగూడ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500 007.<br>ఇక్కడ ఇక్కడ కూడా: శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ వెంకట రమణ హెవీ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, సి-7(పి), ఐడిఎ ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ- 500 039.<br>ఇక్కడ ఇక్కడ కూడా: శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి, ఇంటి ప్లాట్ నెం. 29, సర్వే నెం. 47 పి & 48, బోడుప్పల్ గ్రామం, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500 084<br>**రుణ ఖాతా నెం. 710100013702**<br>**డిమాండ్ నోటీసు తేది: 27.11.2025** | రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 17192/ 2017 తేది: 20.12. 2017 ప్రకారం శ్రీమతి అనిత దుంపల & శ్రీ డి. శ్రీనివాస్ రెడ్డి లకు చెంది యుండి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ క్రింద, బోడుప్పల్ గ్రా॥ వద్ద సర్వే నెం. 47 భాగము & 48 లలో 200 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 29లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 28, తూర్పు: ప్లాట్ నెం. 24, పడమర: 25' వెడల్పు రోడ్డు. | తేది: 27.11.2025 నాటికి దిగువ వివరించిన విధముగా రూ. 35,66,236.70 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము |

తేది: 04.12.2025,
ప్రదేశం: హైదరాబాద్

సం/-
అధీకృత అధికారి

# భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివి

## భారత త్రివిధ దళాల సంక్షేమానికి ప్రతిఒక్కరూ చేయూతనందించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని, భారత త్రివిధ దళాల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ శ్రీ.టి.వినయ్ క ృషా?రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శు క్రవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క ృష? రెడ్డి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి డి.రవీందర్ శుక్రవారం జండా ఊపి ప్రారంభించినారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని అందుకే వారి సంక్షేమానికి ప్రతి ఒక్క భారత దేశ పౌరుడు చేయూతనందిస్తూ వారికి సంఘీభావం తెలుపి జిల్లా కలెక్టర్ టి.వినయ్ క ృష? తనవంతు విరాళం అందజేశారు. నిజామాబాద్ పోలీసు కమీషనర్ సాయి చైతన్య దేశ సైనికులకు సంఘీభావం తెలుపడం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి బాధ్యత అని , తన వంతుగా విరాళాలు అందించారు. నిజామాబాద్ జిల్లాలో బోధన్ నుండి



కాశీనాథ్ కాబడే, ఆర్మూర్ నుండి బదాం శ్రీనివాస్, బాల్కొండ మండలం చిట్టాపూర్ నుండి ఏర్రం నర్సయ్య, వేల్పూర్ మండలం కోమన్-పల్లి గ్రామం నుండి ర్యాడ మహేష్, బోధన్ మండలం కుమ్మాన్ పల్లి నుండి నీరడి గంగాప్రసాద్ భారత దేశరక్షణలో ప్రాణాలు అర్పించారని గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడినారు. నిజామాబాద్ జిల్లా నుండి వ్యాపారస్తులు, ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు, వారి కుటుంబాలకి స్వఛరేదంగా విరాళాలను అందించి ఆదుకోవాలని సూచించారు. దేశ భద్రతలో భాగంగా శత్రువుల దాడులలో అమరులై తమ ప్రాణాలను సైతం ఖాతారు చేయకుండా భారత దేశ ప్రజలకు రక్షణ కవచంలా ఉంటున్నారని కొనియాడారు. అలాగే జిల్లా ప్రజలు కూడా స్వచ్ఛందంగా తమ వంతు విరాళాలను సైనిక సంక్షేమమునకు అందిచాలని, జిల్లా ప్రజల నుండి సేకరించిన విరాళాలను ప్రాణ త్యాగం



చేసిన కుటుంబాలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాలకన్నా మించిన త్యాగం మరేదిలేదని కొనియాడినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యాలయములో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమవంతు విరాళములను అందజేసి వీరజవాన్ల కుటుంబాలకు, సైనికులకు, మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు క ృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి డి.రవీందర్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుర హర ప్రసాద్, కార్యదర్శి యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

## మంచుకొండ సర్పంచ్ అభ్యర్థి తేజావత్ శంకర్



**ఖమ్మం, డిసెంబర్ 05(నినాదం):** గ్రామ అభివ ృద్ధి నా లక్ష్యం అని, స్థానికంగా ఉంటూ ప్రజల కష్టాలు పంచుకుంటూ వారి మధ్యనే ఉంటున్న తనకు ప్రజల మద్దతు ఉందని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మంచుకొండ సర్పంచ్ అభ్యర్థి తేజావత్ శంకర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం మంచుకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నివాసంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తాను ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, గ్రామ ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు ప్రజలకు మెరిగిన సేవలు అందించాలని అన్నారు. తనకు దర దాహం లేదని, మా కుటుంబ సభ్యులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క ృషి ద్వారా, గ్రామం పెద్దల సలహా మేరకు కోట్లాది రూపాయలతో అనేక అభివ ృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల క్షేమమే తమ క్షేమంగా భావించి ముందుకు వెళ్తున్నామని అన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తను గెలిపిస్తే మరింత అభివ ృద్ధి చేసే విధంగా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రమేష్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా..

## మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత



**పాలేరు, డిసెంబర్ 05 (నినాదం):** నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ని జిల్లాలోనే మోడల్ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా క ృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత పేర్కొన్నారు. పంచాయతీలో గురువారం ఇంటింటా విస్రుతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పంచాయతీ ని అభివ ృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి.ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే పంచాయతీని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి.ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే.నేలకొండపల్లి ని అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. స్థానిక ఆడబిడ్డ గా నేలకొండపల్లి లో ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యల ను దశల వారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. తన గెలుపు కోసం అహర్నిషలు శ్రమిస్తున్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు,కార్యకర్తలకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, యం. వెంకన్న, మైశా శంకర్.కడియాల నరేష్,మద్దినేని మహేష్, పావులూరి వెంకటేశ్వర్లు, అక్కినేని నాగేశ్వరరావు. గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిసిసి అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

## భారీ ర్యాలీతో కార్యాలయానికి చేరిక

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, డిసెంబర్ 05 (నినాదం):** మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా సంజీవ్ ముదిరాజ్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు రాజేంద్ర నగర్ నుండి డిసిసి కార్యాలయం వరకు పెద్ద ఎత్తున తన ఇంటికి చేరుకున్న కార్యకర్త లతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వి.హన్మంత రావు పాల్గొన్నారు.ఈ సందరరేగా జితేందర్ రెడ్డి ,మిథున్ రెడ్డి నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.



# అంధ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో పాఠశాల నిర్మాణం

## స్కూల్ నిర్మాణ పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 05 (నినాదం):** అంధుల విద్యాభివ ృద్ధి కోసం ఖమ్మం జిల్లాలో అత్యున్నత ప్రమా ణాలతో ప్రత్యేక పాఠశాలను నిర్మి స్తున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశె ట్టి తెలిపారు. జెడ్పీ సెంటర్ పరిధి లోని నిజాంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న అంధుల ప్రత్యేక స్కూల్ పను లను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.భవన నిర్మాణ నా ణ్యత, ప్రహరీ గోడ, గేట్, ప్రవేశ మార్గాలు, తరగతి గదుల ఆక ృతి, అంతర్గత విభజనలు, రూపకల్పన నమూనాలు, మోడల్ మ్యాప్‌లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణం ప్రతి దశలో ఖచ్చితత్వం, నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.అంధ విద్యా ర్థులు స్వతంత్రంగా కదలాడేందుకు పాఠశాల మొత్తం బారియర్%--%ఫ్రీ డిజైన్‌లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో టాక్టైల్ పాత్‌లు,గైడింగ్ రైలింగ్స్, రఫ్-సరేసే మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులకు శబ్దం, స్పర్శ, వాసన, దిశ వంటి అనుభూతి సామర్థ్యాలు పెంచేందుకు దోహదపడతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో అమలులో ఉన్న ఆధునిక ప్రత్యేక విద్యా మోడళ్లను పరిశీలించి ఇక్కడ కూడా అలాంటి వసతులు కల్పించాలన్నారు.అం ధుల కోసం బ్రెయిల్ లిపి పుస్తకా లు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివై జ్‌లు తప్పనిసరిగా అందుబా టులో ఉండాలని సూచించారు. నేటి



అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి స్క్రీన్ రీడర్ సాఫ్ట్ వేర్, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించా రు.విద్యుత్ వ్యవస్థలో ప్రమాదా లకు అవకాశం లేకుండా చైల్డ్-సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అను వైన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా అంధ విద్యార్థుల ఎత్తు, అవసరాలకు సరిపోయే ప్రత్యేక డెస్కులు, కుర్చీ లు, ఉపకరణాలు వాడాలని సూచ నలు జారీ చేశారు.అంధుల స్కూల్ పూర్తయిన తరువాత ఖమ్మం జిల్లా లో అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక, భద్రతాయుత, అత్యున్న త విద్యా కేంద్రంగా నిలుస్తుందని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అభిప్రా యపడ్డారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీ వి, సంబంధిత విభాగాల అధికారు లు పాల్గొన్నారు.

# రెబల్స్ అభ్యర్థులకు బుజ్జగింపులు

## మోటాపురంలో కూటమి నాయకుల చర్చలు



**పాలేరు, డిసెంబరు 05 (నినాదం):** పంచాయతీ ఎన్నికలలో రెబల్స్ అభ్యర్థులకు బుజ్జగింపులు ప్రారంభమ య్యాయి. ఇదే అదునుగా భావించి కూటమి నాయకులు అధికార పార్టీ నాయకుల అభ్యర్థులతో చర్యలు ప్రారంభించారు. నేలకొండపల్లి మండలంలోని మోటాపురంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి రావెళ్ల కృష్ణారావును శుక్రవారం సీపీఎం, సీపీఐ, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ కూటమి నాయకులు కలిశారు. తన నామినేషన్ ను ఉపసంహరించుకుని కూటమికి మద్దతు ఇవ్వాలని కూటమి నాయకులు చర్చలు నిర్వహించారు. రెబల్ అభ్యర్థితో పాటు తన అనుచరులతో కలిసి చర్చలో పాల్గొన్నారు. చర్చలో రావెళ్ల కృష్ణారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు బెల్లం వాసు, కూటమి నాయకులు ఇంటూరి ఆశోక్, గుగులోత్ వీరు. నున్నా రవికుమార్, చావా కిరణ్, రావెళ్ళ కృష్ణారావుని నామినేషన్ ఉపసంహ రించుకుని కూటమికి మద్దతు ఇవ్వాలని చర్చలు నిర్వహించారు. రెబల్ అభ్యర్థి తో పాటు తన అనుచరులతో కలిసి చర్చలో పాల్గొన్నారు. చర్చలో రావెళ్ల కృషా?రావు తో పాటు కాంగ్రెస్ నాయకులు బెల్లం వాసు, కూటమి నాయకులు ఇంటూరి ఆశోక్, గుగులోత్ వీరు, నున్నా రవికుమార్, చావా కిరణ్, బెల్లం పుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు, చావా కోటేశ్వరరావు, ప్రవీణ్, భాగం మురళీ, చావా రమేష్, శ్రీరాములు, శ్యామిలేటి బాబు, దూదిపాల బాబు, నవీన్, హరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బర్ధీపూర్ బిఆర్ఎస్ నేతలు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలం బర్ధీ పూర్ బిఆర్ఎస్ కీలక నాయకులు సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, నాయకులు తమ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నా రన్నారు. రాబోయే బర్దిపూర్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి నేతృత్వంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిరికొండ సుభాష్ రెడ్డి, మన్నే గోపాల్, బాల్ రెడ్డి, కానుకరాజు, గంగారెడ్డి ,తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, భాగరెడ్డి ,రాంరెడ్డి, జితేందర్, రేడి దాస్, నర్సయ్య, దేవరాజ్ , రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ చేసినా అభివృద్ధి వల్లే..

# బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

### రాంక్య తండా సర్పంచ్ అభ్యర్థి గుగులోతు మూర్తి

**ఖమ్మం, డిసెంబర్ 05(నినాదం):** మాజీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోట్లాది రూపాయలను వెచ్చించి మా గ్రామానికి అభివ ృద్ధి బాటలు వేశారని, వారు చేసిన అభివ ృద్ధి పనులే మా పార్టీ విజయానికి శ్రీరామరక్షాన్ని బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన రాంక్య తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ మూర్తి



అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం రాంక్య తండాలో గుగులోతు మూర్తి నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కార్యకర్తలు భయపడే అవసరం లేదని, నీతి నిజాయితీల పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీవేపే స్థానిక ప్రజానీకం ఉన్నారని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ మన గ్రామా అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామం లో ఉన్న డొంక రోడ్లకు సైతం సిసి రోడ్లు ఏర్పాటు చేసి, గ్రామ అభివ ృద్ధికి బాటలు వేసిన అజయ్ కుమార్ కు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి ఆయనకు బహు మానంగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు తార శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేశా..





## పంచాయతీ ఎన్నికలను జరక్కుండా కుట్ర చేస్తున్నారు

### ప్రతి తండాను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేఆర్ఎస్ పార్టీదే..

### చిమ్మపూడీ, పాపటపల్లిలో మాజీ మంత్రి అజయ్ కుమార్

**ఖమ్మం, డిసెంబర్ 05(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు ప్రాధన్యత ఇవ్వకుండా గ్రామాలకు అభివృద్ధి నిధులు తీసుకెళ్లి అభివృద్ధి చేశామని మాజీ మంత్రి వాడ అజయ్ కుమార్ అన్నారు. శు క్రవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం చిమ్మపూడి, పాపటపల్లి. గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికల ముందు రఘునాధపాలెం మండలం అభివృద్ధికి ఆమడా దూరంలో ఉందని, తాను ప్రాతినిధ్యం వహించిన తర్వాత గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. గతంలో ఈ మండలంలో 13 పంచాయతీలు ఉన్నాయని, కానీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ప్రతి తండాను గ్రామపంచాయతీగా మార్చి మౌలిక వసతులకు పెద్దపీట వేసామని ఆయన అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీ ఎన్నికలు వచ్చినప్పటికీ ప్రతిపక్ష పార్టీ నాయకులను ఎన్నికల్లో పోటీ చేయవద్దని అనకొండ, స్వేచ్ఛగా ఎన్నిక జరిగే విధంగా తాను కృషి చేశానని అన్నారు. కానీ నేడు సీనియర్ నాయకులు అని చెప్పుకునే కొంతమంది నాయకులు ప్రతిపక్ష గ్రామ నాయకులను బెదిరింపులకు పాల్పడి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయకుండా0 ఏకపక్షంగా ఏకగ్రీవం చేసుకునే విధంగా రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు. రాజకీయాల్లో అధికారం ఎవరి సొత్తు కాదని, ప్రజల అభిమానమే చిరుస్థాయిగా మిగిలిపోతుందని అన్నారు. ఎన్నికలు ఏమి వచ్చినా ఎవరికి భయపడకుండా ప్రజల కోసం నిలబడే నాయకులకు తాను అండగా ఉంటానని అన్నారు . అనంతరం వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి నూతనంగా వచ్చిన నాయకులకు పార్టీ కండలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సొసైటీ చైర్మన్ బి రెడ్డి నాగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మీరు నాయక్, సర్పంచ్ అభ్యర్థులు గుత్తా రవికుమార్, మల్లికార్జున్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పిన్ని కోటేశ్వరరావు, ఆయా గ్రామ వార్డు సభ్యులు, బిఆర్.ఎస్‌పార్టీ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## రాంక్య తండా ప్రచార సభలో మానుకొండ, ఏలూరి శ్రీనివాస్



**ఖమ్మం, డిసెంబర్ 05(నినాదం):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, గ్రామ ఎన్నికల ఇన్చార్జి ఏలూరి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాధపాలెం మండలం రాంక్య తండా గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలిచిన యువకుడు వెంకన్నను ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక విధాలుగా బాధించారని అన్నారు.అధికారులును లోబర్చుకొని అనేక కేసులు పెట్టి వేదించారు అని అన్నారు. ఈ కార్యాకమలో చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నక్కలగుట్ట తండా సర్పంచ్, వార్డుసభ్యుల ఏకగ్రీవం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవ ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరి స్తానని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ దేవి సింగ్, ఉప సర్పంచ్ అంగోత్ సురేందర్, శ్రీనివాస్, చాంగు భాయి,లలితా బాయి రవి, సావిత్రి,చాంగు బిల్లా లకావత్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ , గ్రామ పెద్దలు చందర్ నాయక్, రమేష్ నాయక్, నారాయణ ముని రామ్, రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జిఓ సభ్యత్వ నమోదు ప్రారంభం

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం):** టీఎన్జీవో సభ్యత్వనమోదు కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని టీఎన్జీవోకార్యాలయంలో వ్యవసాయ శాఖ ఫోరం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ఎంప్లాయిస్ జేఏసీ జిల్లాచైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కు మార్ , జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ లుప్రారంభించారు. టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మొదటగా... సదరు శాఖ నందుఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన ఫణికల్యాణ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, 2 నిమిషాలు మౌనంపాటించి, వారి సేవల ను స్మరించుకున్నారు. ఈ సందరరేగా ఉద్యోగులసమస్యలపై చర్చించి,2025-26 సం.కి గాను టీఎన్జీవో సభ్యత్వాన్ని ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటువ్యవసాయ శాఖ ఫోరం జిల్లా అధ్యక్షుడు శశీ కాంత్ రెడ్డి,




టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు విజయలక్ష్మి, సునీల్ టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్ , వ్యవసాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు గద్దల సిరి ఎంపిక

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని గద్దల సిరి అత్యంత ప్రతిభను కనబరిచి శుక్రవారం జాతీయస్థాయి పోటీల కు ఎంపికైంది. ఈనెల 25వ తేదీ నుండి చెన్నై (తమిళనాడు) వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మ కమైన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో సిరి తన ప్రతిభను చాటనుంది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిని గద్దల సిరి ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధనలో తన ఆటతీరుతో జాతీయస్థాయి జట్టులో చోటు దక్కించుకోవడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమని కోచ్ ఓలేటి సాంబమూర్తి అన్నారు. జాతీయస్థాయి పోటీలకు క్రీడాకా రిని సిరి ఎంపిక కావడం పట్ల జిల్లా క్రీడా, యువజన అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసా ని విజయకుమార్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, స్కూల్ గేమ్స్ అడ్వైజ ర్ సైదులు సిరిని అభినందించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో సిరిని అత్యుత్తమంగా తీర్చిదిద్దటంలో ఖమ్మం పటేల్ స్టేడియం టేబుల్ టెన్నిస్ కోచ్



సాంబమూర్తి చేసిన కృషి, టేబుల్ టెన్నిస్ క్రీడ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని సిరి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కొనియా డారు. ఆయన శిక్షణలోనే తమ కూతురు సిరి ఈ స్థాయికి చేరుకు న్నదని కోచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల ర్యాలీ

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా ఏసీబీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాత కలెక్టరేట్ వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ మైదానం నుంచి సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వరకు కొనసాగింది. అవినీతి రహిత సమాజం కోసం నినాదాలు చేస్తూ ప్రజలను భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. కరప్షన్ తో నష్టాలు, ఇబ్బందులపై ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా క్యూ ఆర్ కోడ్ రిలీజ్ చేయడం జరిగిందని, క్యూఆర్ కోడ్ ద్వారా



ఫిర్యాదులు సమాచారం అందించవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరప్షన్ అనేది క్రైమ్ లాంటిదని ప్రజలు స్పందించి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ డీసీపీ బసవరెడ్డి, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శేఖర్ గౌడ్, ఏసీబీ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేకశ్రద్ధ

**షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం**

**జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం**

**లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు**

**బామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు**





**పార్వతీపురం, డిసెంబర్5(నినాదం):** చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించ డానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళుతున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం**



**తిరుమల, డిసెంబర్5(నినాదం):** తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై చర్చ చేద్దామా?

**వైసిపి అధినేత జగన్‌కు భాను ప్రకాశ్ రెడ్డి సవాల్**

**తిరుపతి, డిసెంబర్5(నినాదం):** కల్తీ నెయ్యి, పరకామణి దొంగతనంపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సవాల్ చేశారు. శ్రీవారి ఆలయంలో జరిగిన వ్యవహారంపై జగన్ ఎగతాళిగా ఎలా మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భానుప్రకాశ్ రెడ్డి గట్టిగా సమాధానం ఇచ్చారు. మీ దేవుడు విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. పరకామణిలో జరిగిన దొంగతనాన్ని వెనుకేసుకురావడం జగన్‌కు తగదని చెప్పుకొచ్చారు. శుక్రవారం తిరుపతి వేదికగా భానుప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామితో తాము రాజకీయం చేయడం లేదని... వైసీపీ ప్రభుత్వంలోనే దేవుడును రాజకీయంగా వాడుకున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి విచారణలో దర్యాప్తు జరుగుతోందని.. అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వామి వారికి నిత్యం భక్తులు దర్శనం తర్వాత కానుకలు సమర్పిస్తారని తెలిపారు. పరకామణి గురించి జగన్ చులకనగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు. శ్రీవారి ఖజానాలో దొంగతనం జరిగితే చిన్న చోరీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. హిందువుల మనసు గాయపడే విధంగా జగన్ మాట్లాడారని భానుప్రకాశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ తర్వాత జరిగిన పరిణామంలో జగన్‌కు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. ఇక నుంచి దొంగతనాలు చేసిన వారు కూడా ఆయన వద్దకు పోతే రాజీ చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. ప్రజా నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడుతారా అని ÷ర్ అయ్యారు. జగన్‌కు ఇందులో వాటా ఉండబట్టే రాజీ జరిగిందని అర్థమవుతోందని ఆరోపించారు. దేవుడును అడ్డం పెట్టుకునే రాజకీయాలు తాము చేయమని స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి గోపూజ చేస్తారని చెబుతున్నారని.. మరీ కల్తీ నెయ్యి వాడినప్పుడు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సిట్ అధికారులను విమర్శించడం సరికాదని అన్నారు. పోలీస్ అధికారులకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఐదుగురు విద్యార్థుల మృతి

**శోకసంద్రంలో కుటుంబాలు**

**పల్నాడు, డిసెంబర్5(నినాదం):** చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. శబరిమలకు వెళ్లే క్రమంలో అతి వేగం వారిని అనంతలోకాలకు చేర్చింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జాతీయ రహదారిపై అనుమానిత కంటైనర్‌ను ఆర్టీవో అధికారులు ఆపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కంటైనర్‌ను పట్టుకోవడానికి ఆర్టీవో అధికారులు వారి వాహనాన్ని రోడ్డుకు అడ్డంగా పెట్టారు. దీంతో కంటైనర్ డ్రైవర్ ఆపే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని గమనించని విద్యార్థులు కారుతో అత్యంత వేగంతో వచ్చి కంటైనర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. అయితే నలుగురు విద్యార్థులు అయ్యప్ప మాలలో ఉన్నారు. శనివారం శబరిమల యాత్ర వెళ్లేందుకు స్వగ్రామాలకు వెళ్తున్న క్రమంలోనే ఈ ఘటన జరిగింది. విద్యార్థుల మృతితో ఆయా కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వారు ప్రయాణిస్తున్న కారు వేగం వందవరకు ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో కారు తునాతునకలై పోయింది.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

**మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ**

**చదువుకు మీడియం అడ్డంకి కాదు**

**చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్**





**పల్నాడు, డిసెంబర్5(నినాదం):** గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్

**పరకామణి చోరీపై చులకనగా మాట్లాడుతావా**

**వెంటనే క్షమాపణలు చెప్పాలన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**నెల్లూరు, డిసెంబర్5(నినాదం):** జగన్ అహంకారంతో మాట్లాడితే ఏ దేవుడు కూడా క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినందుకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ అంటే అంత లోకువగా ఉందా అని ఫైర్ అయ్యారు. పరకామణి చోరీ కేసు విషయంలో అహకారంతో జగన్ మాట్లాడిన తీరును హిందూ సమాజం క్షమించదని వార్నింగ్ ఇచ్చారు. టీటీడీ హుండీ చోరీ చేస్తే తప్పేంటని అంటావా...? అని ఫైర్ అయ్యారు. పవిత్రమైన శ్రీవారి హుండీలో చేయి పెట్టినా తప్పు లేదన్నట్లుగా మాట్లాడుతావా...? అని మండిపడ్డారు. 'వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాత కోరికలు తీరిన భక్తులు తమ నగలను శ్రీవారికి సమర్పించుకుంటారని.. కానీ నువ్వు శ్రీవారినే నిలువు దోపిడీ చేసిన రకం. సీఎంగా ఉన్నప్పుడు శ్రీవారి విషయంలో నువ్వు అనేక పాపాలు చేశావు. ఆ పాపాలే శాపాలై నిన్ను 11 సీట్లకు పరిమితం చేసింది. అయినా ఇంకా విమర్శిస్తునే ఉన్నావు. శ్రీవారి హుండీ నుంచి రూపాయి తీసినా పాపమే... అలాంటింది పరకామణి చోరీ... ఏదో చిన్న చోరీ అంటావా..? నీకు ఎంత ధైర్యం. ఒకటి గుర్తుంచుకో.. నువ్వు చేసిన పాపాలకు ఎక్కడ దాకున్నా మీ దేవుడు కూడా అసహ్యించుకుంటారు. భగవంతుడి విషయంలో అహంకారపూరితంగా మాట్లాడిన నిన్ను మీ దేవుడు కూడా క్షమించరు. శ్రీవారి హుండీ విషయంలో జగన్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. వైసీపీలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కూడా మరో మతాన్ని విమర్శిస్తే సమర్థించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## పవన్ అభిమానిని..

# అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చా

**చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**పల్నాడు, డిసెంబర్5(నినాదం):** చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో శారదా జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక విద్యా, అభివృద్ధి అంశాలపై చర్చ జరిగింది. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో యువత కోసం కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తామని, యువత కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే, ఐఏఎస్ కృష్ణతేజ చిలకలూరిపేటలో కోట్ల రూపాయల విలువైన స్థలాలను ప్రభుత్వానికి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి మాట్లాడిన పత్తిపాటి పుల్లారావు.. 'నేను పవన్ కల్యాణ్ అభిమాని అన్నారు.. అయితే, అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాన ని పేర్కొన్నారు.. మరోవైపు పవన్ కల్యాణ్‌తో సినిమా తీయాలని భావించాను, అడిగిన వెంటనే అవకాశం లభించింది అని తెలిపారు పత్తిపాటి పుల్లారావు.. ఒక, తల్లిదండ్రులు పిల్లల చదువుపై కూడా తాము మీటింగ్ ద్వారా అవగాహన పొందవచ్చని పేర్కొన్నారు.. ఈ సమావేశం ద్వారా చిలకలూరిపేటలో విద్యా రంగం, యువత అభివృద్ధి, ప్రభుత్వ చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందింది అన్నారు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు..

## ఫిబ్రవరి 8 నుంచి 18వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**అధికారులతో సమీక్షించిన ఇవో**

**నంద్యాల, డిసెంబర్5(నినాదం):** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. గత ఏడాది కంటే 30 శాతం ఎక్కువగా భక్తులకు శివరాత్రి ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తుల క్యూలైన్లు, మంచి నీరు, పారిశుద్ధ్యం, అటవీ ప్రాంతంలో నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఇక, ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి రోజు ప్రభుత్సవం, పాగా లంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనున్నాయి. ఇక, ఫిబ్రవరి 16వ తేదీన శ్రీ మల్లిఖార్జున స్వామి అమ్మవారి రథోత్సవం ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు చర్చించారు. అయితే, 11 రోజుల పాటు వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం తెలిపింది. ఏర్పాట్లు అన్ని జనవరి చివరిలోగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


## పళనిలో తెలుగు అయ్యప్ప భక్తుడిపై దాడి

**పోలీసులు సర్ది చెప్పడంతో సద్దుమణిగిన వివాదం**

**విజయవాడ, డిసెంబర్5(నినాదం):** శబరిమల యాత్రలో భాగంగా తమిళనాడులోని పళని సుబ్రమణ్య స్వామి దర్శనానికి వెళ్లిన ఓ తెలుగు భక్తుడిపై దాడి ఉద్రిక్తతకు దారితీసింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ అయ్యప్ప స్వాములు ధర్నాకు దిగారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప స్వాముల బృందం శబరిమల దర్శనానికి వెళ్తున్నది. ఈక్రమంలో మార్గమధ్యంలో పళనిలోని సుబ్రమణ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఓ భక్తుడు సమీప దుకాణంలో వాటర్ బాటిల్, కూల్‌డ్రింక్స్ కొనుగోలు చేయడానికి వెళ్లారు. అయితే ఎంఆర్‌పీ రూ.30గా ఉండగా.. దుకాణుదారుడు రూ.40 డిమాండ్ చేశాడు. అదేంటని నిలదీయగా.. తమిళంలో తిట్టడం మొదలుపెట్టాడు. గాజు సీసాతో అయ్యప్ప భక్తుడిపై దాడి చేశాడు. దీంతో బాధితుడి తలకు తీవ్ర రక్తగాయమైంది. అంతటితో ఆగకుండా మెడలో దండ తెంపివేశాడు. విషయం తెలుసుకున్న తోటి అయ్యప్ప భక్తులు ఒక్కొక్కరుగా ఘటనాస్థలికి చేరుకున్నారు. దాడికిపాల్పడిన దుకాణుదారుడిని నిలదీశారు. ఈ క్రమంలో స్థానికులు ఆ వ్యాపారికి అండగా నిలిచి, అయ్యప్పలతో వాగ్వాదానికి దిగారు. ఆ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. అక్కడే ఆందోళనకు దిగారు. ఎవరూ స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి






**గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందజేత**

**అమరావతి, డిసెంబర్5(నినాదం):** చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# పోలవరాన్ని సర్వనాశనం చేసిన బాబు

**41 మీటర్లకే ఎత్తు పరిమితం చేయడం దారుణం**

**మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు**



**గుంటూరు, డిసెంబర్5(నినాదం):** పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. దాన్ని బ్యారేజికే పరిమితం చేశారు.. 41 మీటర్లకే పూర్తి చేస్తుంటే కూటమి నేతలు ఏం చేస్తున్నారు?.. ఇప్పుడు చంద్రబాబు, వారి కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రాలకి పళ్లు తోముతున్నారా? అని ప్రశ్నించారు. అమరావతిది అంతులేని కథ.. పోలవరం ది ముగింపు లేని కథగా మార్చారని ఆరోపించారు. పోలవరాన్ని చంద్రబాబు ఏటిఎంలాగా వాడుకుంటున్నారు.. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని ఉంది.. కానీ, డబ్బులు కొట్టేయటానికి ఆ ప్రాజెక్టును ఏపీకి బదలాయించుకున్నారు.. కాఫర్ డ్యాం కట్టకుండా డయాఫ్రం వాల్ కట్టారు.. అది కొట్టుకు పోవటంతో వెయ్యి కోట్ల నష్టం జరిగిందని అంబటి రాంబాబు పేర్కొన్నారు. అయితే, స్పిల్ వే నిర్మిస్తే డబ్బులు రావని దాన్ని వదిలేశారు.. జగన్ హయాంలోనే స్పిల్ వే, కాఫర్ డ్యాంల నిర్మాణాలు పూర్తి చేశారని మాజీ మంత్రి అంబటి అన్నారు. 2013-14 రేట్ల ప్రకారం పోలవరం కడతానని చంద్రబాబు చెప్పారు.. కానీ, అది పూర్తి కాదని జగన్ కేంద్రంతో మాట్లాడి 2017-18 ధరల ప్రకారం నిర్మాణానికి అంగీకరించేలా చేశారు.. తొలిదశ నిర్మాణానికి రూ.12,157 కోట్లు ఎన్నికలకు ముందే రిలీజ్ కావాల్సి ఉంది.. ఎన్నికలకు ముందు చంద్రబాబు కుట్ర పన్నినప్పుడు ఆ నిధులు రాకుండా చేశారు.. మొదటి దశకే 41.5 కు మాత్రమే పోలవరాన్ని పరిమితం చేశారు.. రెండోదశ అయిన 45.72 మీటర్ల ఎత్తుకు నిర్మాణం జరగటం లేదు.. అది పూర్తయితేనే ఉత్తరాంధ్రకు నీరు వెళ్తుంది.. పోలవరాన్ని ఇప్పుడు బ్యారేజీకే పరిమితం చేశారని అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు. ఇక, జగన్ కొన్ని వేల స్కూళ్లను నాడు-నేడు కింద బాగు చేశారని వైసీపీ నేత రాంబాబు పేర్కొన్నారు. జగన్ ఇచ్చిన బెంచీల మీద కూర్చుని చంద్రబాబు విమర్శించారు.. సినిమా సెట్టింగ్ మాదిరి సెట్ చేసినా, అందులో పెట్టినవన్నీ జగన్ ఇచ్చిన బెంచీలు, కుర్చీలే.. లోకేష్ విద్యా శాఖామంత్రిగా ఏ పనీ చేయలేదు.. హోంమంత్రి అనిత చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ వారాంతంలో ఎక్కడ ఉంటున్నారు? అని ప్రశ్నించారు. అసలు వీరికి హెడ్ క్వార్టర్ ఏది?.. చంద్రబాబు ఇప్పటికీ అమరావతిలో ఎందుకు ఇల్లు కట్టుకోలేదు?.. హైదరాబాదులోని ఇంట్లోకి పవన్ కి తప్ప మరెవరికీ ప్రవేశం లేదు.. ధాన్యం కొనుగోలు చేయటం చేతగాని మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా జగన్ ని విమర్శిస్తున్నాడు.. రేషన్ బియ్యంలో కమిషన్లు దండు కుంటున్నారు.. షిప్‌ని సీజ్ చేశారా? రేషన్ మాఫియాని అరికట్టారా? అని అంబటి రాంబాబు అడిగారు.

## సంపాదకీయం

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం..తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్స్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది.చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్దులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ది చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగిం చాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.

# ఆర్‌బిఐ మరోమారు కీలక నిర్ణయం

## రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు - తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు



**ముంబై:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్‌టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి. ఫలితంగా.. హోమ్ లోన్, కారు లోన్, పర్సనల్ లోన్‌లపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశముంది. ఇది సామాన్యుడికి గొప్ప ఊరట కలిగించే నిర్ణయమని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్బీఐ తాజా నిర్ణయంతో హోమ్ లోన్ ఖాతాదారుల చెల్లింపు విధానం ఎలా ఉంటుందో ఓసారి పరిశీలిస్తే.. 8.5 శాతం వడ్డీ రేటుతో 15 ఏళ్లు, 20 ఏళ్లు, 25 ఏళ్ల చొప్పున కట్టేందుకు తీసుకున్న లోన్.. 25 బేసిస్ పాయింట్ల రెపో రేటు తగ్గింపుతో 8.25 శాతం వడ్డీతో కట్టాల్సి ఉంటుంది. రూ.25 లక్షలు హోమ్ లోన్ 15 ఏళ్ల కాల పరిమితితో తీసుకున్నట్టయితే గతంలో 8.5 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ కట్టాల్సి ఉండేది. కానీ, ప్రస్తుతం.. 8.25 శాతం వడ్డీతో రూ.24,254 ఈఎంఐ చెల్లిస్తే చాలు. ఇలా మొత్తం కాల పరిమితిలో రూ.65,696 ఆదా చేసుకునేందుకు వెసులుబాటు ఏర్పడింది. ఇదే రూ.25 లక్షల మొత్తాన్ని 20 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే.. గతంలో రూ.21,696 ఈఎంఐ కట్టాల్సి ఉండగా.. తాజాగా రూ.21,302 పే చేస్తే సరిపోతుంది. ఇలా మొత్తమ్మీద రూ.94,545 సొమ్ము ఆదా అవనుంది. ఇంతే రూ.25 లక్షల మొత్తాన్ని 25 ఏళ్ల కాల పరిమితికి తీసుకున్నట్టయితే రూ.20,131 చొప్పున కాకుండా రూ.19,711 కట్టాల్సి ఉంటుంది. ఫలితంగా రూ.1,25,827 ఆదా అవుతుంది.ఇక 30 ఏళ్లకు రూ.19,223 ఈఎంఐ కట్టే రుణ గ్రహీతలు రూ.18,782 చొప్పున చెల్లించడం వల్ల రూ.1,58,822 మొత్తం తగ్గించబడుతుంది. రూ.50 లక్షల రుణానికి ప్రస్తుతం రూ.43,391 ఈఎంఐతో కట్టాల్సిన వారు.. తాజా తగ్గింపుతో రూ.42,603(8.25 శాతం వడ్డీ రేటు ప్రకారం) చొప్పున చెల్లిస్తూ 20 ఏళ్లకు రూ.1,89,091 ఆదా చేస్తారు. రూ.75 లక్షల రుణం తీసుకున్న వారు ప్రస్తుతం రూ.60,392 ఈఎంఐ ద్వారా చెల్లించేవారు తగ్గింపు తర్వాత రూ.59,134 పే చేయాల్సి ఉంటుంది. ఇలా వీరికి 25 ఏళ్లలో రూ.3,77,481 నగదు ఆదా అవుతుంది. రూ.1 కోటి రుణ గ్రహీతలు.. రూ.76,891 చొప్పున ప్రస్తుతం ఈఎంఐ ద్వారా చెల్లిస్తుండగా.. సవరించబోయే వడ్డీ రేట్ల ప్రకారం రూ.75,127 కట్టాల్సి ఉంటుంది. ఇలా వీరు 30 ఏళ్లలో రూ.6,35,287 సొమ్మును ఆదా చేసుకున్నట్టవుతుంది. రెపో రేటు తగ్గింపుతో ఫ్లోటింగ్ రేట్ లోన్ రుణాలు తీసుకున్న వారు వెంటనే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. అనగా 2019 అక్టోబర్ 01 తర్వాత బ్యాంకు నుంచి లోన్ పొందిన కస్టమర్లు. ఈ గృహ రుణాల్లో చాలా వరకూ రెపో రేటుకు అనుసంధానమై ఉంటాయి. కాబట్టి ఆర్బీఐ రెపో రేటును తగ్గించినప్పుడు.. ఆయా బ్యాంకులు వెంటనే వడ్డీ రేట్లను సవరిస్తాయి. దీంతో హోమ్ లోన్ల తగ్గింపులు వెంటనే అమల్లోకి వస్తాయి.

# సమ సమాజ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్



భారత దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఇతర అగ్రవరా?లతో సమానంగా అన్ని హక్కులు. పోరాడే అవకాశాలు కల్పించిన ఈ తరం మహనీయుడు సామాన్యులకు నిత్యం చిరస్మరణీయుడైన బి ఆర్ అంబేద్కర్ జన్మదినం, వర్ధంతిని ఎఒక్క రోజుకో పరిమితం చేసుకోవడం కాకుండా ప్రతి రోజు గుర్తుంచుకోవాల్సిన పవిత్రం దినాలు. ఈ నాడు మనం స్వేఛగా స్వతంత్రంగా ఆలోచించు కోవాడానికి అనువైన పరిస్థితులు కల్పించిన గొప్పతనం కూడా ఆయనదే. రాజ్యాంగంలోని ప్రతి విభాగ రచనలో మిగతా వారి కృషితో పాటు, అంబేద్కర్ ముందుచూపు కనబడుతుంది. ఆయన జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను ఈరోజు మననం చేసికోవడం అంటే మన సూార్తిదాత జీవితాన్ని మనకు స్ఫూర్తి కలగాలని కోరుకోవడమే తప్ప ఆయనకు మనం చేసేది ఏమి లేదు. భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్ర కారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి.. 1881 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మూవ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశు లుగా, పరిగణింపబడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఎలిఫిస్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఎలిఫిస్టన్ కళాశాలలో బిఏ ఉత్తీరు?లు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 2015 లో - ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్య దర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహారాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రికకు సంపాదకత్వం వహించారు సాహూ మహరాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27 మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 4న రమాబాయ్ మరణించింది. 36లో కుల నిర్మూలన గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్" గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 5వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహమాడారు. నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమపదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహోద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సహితో మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా సూార్తిని తీసుకోవాల్సి ఉంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి




రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయా లను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితం గానే ప్రపంచం లోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి. కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతి రాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకా లతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షిం చేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయ వ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయ వవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది.. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయ వాద వృత్తిలో ఉన్న వారంతా చట్టబద్ధముగా సమస్యలను పరిష్కరించు కోవాల్సిందిగా ప్రజల్ని చైతన్య పరచాల్సిన అవసరము ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసము పెంపొందించ గలగాలి. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి. అప్పుడే న్యాయ పరిరక్షణ సాకారం అవుతుంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## ఉప్పు సత్యాగ్రహంలో తొలి భారతీయ మహిళ ఆచంట రుక్మిణమ్మ


ఆచంట రుక్మిణమ్మ, రుక్మిణీ లక్ష్మీపతి పేరుతో ప్రసిద్ధి చెందిన ఆమె, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ మహిళా యోధురాలిగా, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా తన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైంది. ప్రారంభ జీవితం రుక్మిణీ లక్ష్మీపతి 1892 డిసెంబర్ 6న, తమిళనాడులోని మధురైలో జన్మించారు. ఆమె ఒక జమీందారీ కుటుంబంలో పుట్టి పెరిగారు. చెన్నైలోని ప్రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్‌లో చదువుకొని, మద్రాసు క్రైస్తవ కళాశాల (మద్రాసు క్రిస్టియన్ కాలేజీ) నుండి బి.ఎ డిగ్రీ పొందారు. రుక్మిణీ లక్ష్మీపతి వివాహం లక్ష్మీపతితో జరిగింది, ఈ కారణంగా ఆమె పేరు "రుక్మిణీ లక్ష్మీపతి"గా మారింది.

**స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర...** మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, రాజగోపాలాచారి వంటి నేతల ప్రభావంతో రుక్మిణీ లక్ష్మీపతి స్వదేశీ ఉద్యమంలో చేరారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మొదటి భారతీయ మహిళగా చరిత్రకెక్కారు. ఈ సందర్భంగా ఆమె అరెస్ట్‌కు గురయ్యారు. ఖాదీ వాడకాన్ని ప్రోత్సహిస్తూ, విదేశీ వస్త్రాలపై బహిష్కరణ ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. రాజకీయ ప్రస్థానం 1923లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.1934లో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.1937లో మద్రాసు ప్రెసిడెన్సీ శాసనసభకు ఎన్నికై, ఉపసభాపతిగా నియమితులయ్యారు.1946-1947లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతుల మంత్రివర్గంలో ప్రజా ఆరోగ్య శాఖామంత్రిగా సేవలందించారు. ఆయుర్వేదం, యునానీ వంటి భారతీయ వైద్య విధానాల ప్రాచుర్యం కోసం విశేష కృషి చేశారు.



# శ్రీలంకను కుదిపేసిన దిత్వా తుఫాన్

## ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత - సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు



**కొలంబో:** దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.

# బాలయ్య అభిమానులకు నిరాశ

## అఖండ-2 వాయిదా వేసిన నిర్మాణ సంస్థ

హైదరాబాద్: బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు వార్తలొచ్చాయి. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్స్‌ను చిత్ర బృందం రద్దు చేయడంతో.. ఆ వార్తలకు బలం చేకూరింది. తాజాగా చిత్ర విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5న థియేటర్లలో ఈ చిత్రం విడుదల కావాల్సిఉంది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సంస్థ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. 'అనివార్య కారణాల వల్ల 'అఖండ 2' షెడ్యూల్ ప్రకారం విడుదల కావడం లేదు. ఈ విషయం పట్ల చింతిస్తున్నాం. ఈ క్షణం మాకు చాలా బాధాకరమైనది. ప్రతి అభిమాని, సినీ ప్రేమికుడికి ఇది కలిగించే నిరాశను మేము అర్థం చేసుకుంటాము. ఈ విషయాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. ఈ నిర్ణయం పట్ల కలిగిన అసౌకర్యానికి మా హృదయపూర్వక క్షమాపణలు. ఈ సమయంలో మీ మద్దతు మాకు చాలా అవసరం. అతి త్వరలో సానుకూల నిర్ణయంతో మీ ముందుకు వస్తాం అని నిర్మాణ సంస్థ పేర్కొంది.



# లెక్క తప్పితే డేంజరే

## మీ ఏజ్ ప్రకారం ఎంత సేపు నిద్రపోవాలో తెలుసా..?

మంచి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో.. మనసు, శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే తగినంత నిద్ర కూడా అంతే ముఖ్యం. తగినంత నిద్ర లేకపోతే శరీరం సరిగా పనిచేయదు. సరిగా నిద్ర లేకపోతే రోజంతా నీరసం, చిరాకుగా ఉంటుంది. ఏకాగ్రత కూడా దెబ్బతింటుంది. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే ఎంతసేపు నిద్రపోవాలి? దీనికి సమాధానం ఏమిటంటే, నిద్ర సమయం మన వయసును బట్టి మారుతుంది. వయసును బట్టి నిద్ర అవసరం నిద్ర అవసరం వ్యక్తి వయస్సును బట్టి మారుతుందని గుర్తుంచుకోవాలి. పిల్లల శారీరక, మానసిక అభివ ృద్ధిలో నిద్ర చాలా ముఖ్యమైన భాగం. టీనేజర్లు, వ ృద్ధుల కంటే చిన్న పిల్లలకు ఎక్కువ నిద్ర అవసరం. పిల్లలు క్రమం తప్పకుండా, తగినంత నిద్ర పోవడం చాలా అవసరం. జీవనశైలి, పని ఒత్తిడి వంటి అంశాలు నిద్రకు ఆటంకం కలిగిస్తున్నా, తగినంత నిద్ర లేకపోతే చిరాకు వంటి సమస్యలు వస్తాయి, దీరకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కూడా దారితీయవచ్చు.

ఎవరు ఎంతసేపు..?

నవజాత శిశువులు (0–3 నెలలు): ఈ వయస్సు పిల్లలకు రోజుకు 14 నుండి 17 గంటల నిద్ర అవసరం. ఇందులో పగటిపూట నిద్ర కూడా ఉంటుంది. వీరికి రెండు రకాల నిద్ర ఉంటుంది: చురుకైన నిద్ర, నిశ్శబ్ద నిద్ర . వీరు ఆహారం కోసం ప్రతి కొన్ని గంటలకు మేల్కొంటారు.

చిన్న పిల్లలు (4 నెలల నుండి 2 సంవత్సరాలు): 4 నుండి 12 నెలల వయస్సు గల పిల్లలకు కనీసం 12 నుండి 16 గంటల నిద్ర, 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 11 నుండి 14 గంటల విశ్రాంతి అవసరం.

స్కూల్ వయస్సు (3 నుండి 12 సంవత్సరాలు): 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు 11 నుండి 14 గంటలు, 6 నుండి 12 సంవత్సరాల పిల్లలకు ప్రతిరోజూ 9 నుండి 12 గంటల నిద్ర సరిపోతుందని భావిస్తారు.

టీనేజర్లు, పెద్దలు (13 సంవత్సరాలు ఆ పైన): కౌమారదశలో (13 నుండి 17 సంవత్సరాలు) 8 నుండి 10 గంటల నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. 18 సంవత్సరాల తర్వాత పెద్దలకు కనీసం 7 గంటల నిద్ర అవసరం. 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సాధారణంగా 7 నుండి 8 గంటల నిద్ర అవసరమని భావిస్తారు. మీ వయసుకు తగినంత నిద్ర పోవడం ద్వారా శరీరం త్వరగా రిఫ్రెష్ అవుతుంది. సరైన నిద్ర లేకపోతే చిన్న సమస్యల నుంచి పెద్ద ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే మీ వయసును బట్టి సరైన నిద్రను అలవాటు చేసుకోండి.

# జుట్టు రాలే సమస్య నుంచి బయటపడాలంటే...



ఒకప్పుడు దట్టంగా, నల్లగా నిగనిగలాడే జుట్టు ఇప్పుడు దిండు మీద, దువ్వెన మీద, బాత్‌రూమ్ ఫ్లోర్ మీద కనిస్తోందా? ఈ సమస్యకు ఒత్తిడి, కాలుష్యం, జన్యుపరమైన కారణాలతో పాటు మీ రోజువారీ ఆహారం కూడా కారణం కావచ్చని తెలుసా!కొన్ని రుచికరమైన ఆహారాలు మనకు ఇష్టమైనా, జుట్టు మాత్రం వాటిని పడలేకపోతోంది! జుట్టు రాలడం ఇప్పుడు యువత నుంచి ముసలివాళ్ల వరకు అందరినీ వెంటాడుతున్న సమస్య.దీనికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు కూడా ఉన్నాయని అనేక అధ్యయనాలు చెబుతు న్నాయి. మీ ఫుడ్ ప్లేట్‌లో ఉండే కొన్ని పదార్థా లు (డైహైడ్రోటెస్టోస్టెరాన్) హార్మోన్ పెరిగి, జుట్టు కుదుళ్లను బలహీనప రుస్తాయి. అవేంటో తెలుసుకుందాం..... చాక్లెట్స్, కూల్ డ్రింక్స్, మిఠాయిలు రుచిలో టాప్ అయినా జుట్టుకు డేంజర్! అధిక చక్కెర రక్తంలో ఇన్సులిన్ స్థాయిని పెంచి, హార్మోన్ల అసమతుల్యతను కలిగిస్తుంది. ఫలితంగా ఆండ్రోజెనిక్ అలోపేషియా (జుట్టు రాలడం) పెరుగుతుంది.ఫాస్ట్ ఫుడ్, డీప్ ఫ్రైడ్ ఐటెమ్స్, బర్గర్, పిజ్జా, ఫ్రెంచ్ ఫ్రైస్?లో ట్రాన్స్ ఫ్యాట్స్, సాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి సెబమ్ గ్రంథులను అడ్డుకుని, తలపై డ్యాండ్రఫ్, ఇనెక్షన్లు పెంచుతాయి. ఫలితంగా జుట్టు బలహీనపడి రాలిపోతుంది.ప్రాసెస్ మీట్, రెడ్ మీట్, బేకన్, సాసేజెస్, బీఫ్ ఇందులో ఉండే ప్రిజర్వేటివ్స్, సల్ఫైట్స్ శరీరంలో ఇన్ఫ్లమేషన్ పెంచుతాయి. దీని వల్ల జుట్టు కుదుళ్లకు రక్త ప్రసరణ తగ్గుతుంది.వైట్ బ్రెడ్, పాస్తా, తెల్ల బియ్యం, రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచి, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారి తీస్తాయి. దీరకాలంలో ఇవి పెరిగి జుట్టు రాలడాన్ని వేగవంతం చేస్తాయి. అధిక మోతాదులో ఆల్క హాల్ తాగినా జుట్టు రాలుతుంది. రోజూ రెండు పెగ్గులకు మించితే శరీరంలో జింక్, ఐరన్, విటమిన్ లోపం వస్తుంది. ఈ పోషకాలు జుట్టు పెరుగుదలకు అతి ముఖ్యమైనవి. వీటి లోపం వల్ల జుట్టు పల్చబడుతుంది, రాలుతుంది.ఈ ఆహారాలను తగ్గించి, బదులుగా గింజలు, ఆకుకూరలు, సాల్మన్ చేప, గుడ్లు, అవకాడో, పండ్లు ఎక్కువ తీసుకుంటే 3–6 నెలల్లోనే జుట్టు రాలడం గణనీయంగా తగ్గుతుంది. మీ కేశసంరక్షణ మీ చేతిలోనే ఉంది మరి!

### కాలుష్యం నుంచి

# మీ ఊపిరితిత్తులు సేఫ్

## ఈ యోగాసనాలతో ఆస్తమా, అలర్జీకి చెక్





ఈ యోగాసనాలతో ఆస్తమా, అలర్జీకి చెక్.. ప్రస్తుతం దేశంలోని అనేక ప్రాంతాల్లో వాయు కాలుష్యం విపరీతంగా పెరగడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ కాలుష్యం ఊపిరితిత్తులను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది.దీని కారణంగా అలెర్జీలు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో యోగా అనేది ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడే సహజ చికిత్సగా నిలుస్తోంది. పెరుగుతున్న ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఏ యోగా, ప్రాణాయామ వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయో స్వామి రామ్‌దేవ్ వివరించారు. యోగా శ్వాస సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఊపిరితిత్తులు ఎక్కువ ఆక్సిజన్‌ను గ్రహించడానికి సహాయపడుతుంది. ఇది ఊపిరితిత్తుల కండరాలను బలపరుస్తుంది, శ్వాసను సులభతరం చేస్తుంది.

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి ప్రభావవంతమైన యోగా భంగిమలు

స్వామి రామ్‌దేవ్ ముఖ్యంగా ఈ నాలుగు ఆసనాలు, ప్రాణాయామం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడంలో అదుతంగా పనిచేస్తాయని సూచిస్తున్నారు.

కపాలాభాతి ప్రాణాయామం: ఇది కఫాన్ని తగ్గిస్తుంది. ఊపిరితిత్తులలో ఒత్తిడిని తగ్గిస్తుంది. ఊపిరితిత్తుల నుండి విషాన్ని తొలగించి, వాటిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

భుజంగాసనం: ఈ ఆసనం వెన్నెముక, ఛాతీని సాగదీయడం ద్వారా ఊపిరితిత్తులకు స్థలాన్ని పెంచుతుంది. ఇది శ్వాసను లోతుగా తీసుకునేలా చేస్తుంది. ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. అలసటను తగ్గిస్తుంది.

వక్రాసనం: శరీరాన్ని ఒకవైపుకు వంచడం వలన ఊపిరితిత్తుల చుట్టూ ఉన్న కండరాలు తెరుచుకుంటాయి. ఇది ఛాతీ బిగుతును తగ్గిస్తుంది. ఊపిరితిత్తులు సరళంగా పనిచేయడానికి సహాయపడుతుంది.

మకరాసనం: రిలాక్స్ అయ్యే ఈ భంగిమలో శ్వాస నెమ్మదిగా, లోతుగా మారుతుంది. ఇది ఊపిరితిత్తులకు తక్షణ విశ్రాంతిని ఇచ్చి, ఒత్తిడిని తగ్గిస్తుంది.

కాలుష్యం నుండి రక్షణకు అదనపు చిట్కాలు

కేవలం యోగాతో పాటు ఈ ఆరోగ్య చిట్కాలు పాటించడం కూడా చాలా అవసరం.

దూరం: ధూమపానం, తీవ్రమైన కాలుష్యం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండండి.

నీరు ముఖ్యం: శ్లేష్మం గట్టిపడకుండా ఉండాలంటే, రోజంతా తగినంత నీరు తాగాలి.

నడక: రోజూ 10 నుంచి 15 నిమిషాలు గట్టిగా నడవడం లేదా ప్రాణాయామం చేయడం వల్ల ఊపిరితిత్తుల శక్తి పెరుగుతుంది.


గాలి: ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచి, మంచి గాలి వచ్చేలా చూసుకోవాలి.

ఈ యోగాసనాలను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా కాలుష్యం వల్ల కలిగే దుష్ప్రభావాల నుండి మీ ఊపిరితిత్తులను రక్షించుకోవచ్చు.




### భారతదేశంలో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన

# ఎలక్ట్రిక్ కార్లు ఇవే..!




దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా ఉండటంతో చాలా మంది వాహనదారులు ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపుతు న్నారు. భారతదేశంలో 5 స్టార్ రేటింగ్ పొం దిన కార్లు ఉన్నాయి. భారతదేశంలో ఎలక్ట్రి క్ కార్లకు డిమాండ్ కాలక్రమేణా పెరుగు తోంది. దీని కారణంగా భారత మార్కెట్లో ఎప్పటికప్పుడు కొత్త మోడల్ ఎలక్ట్రిక్ కార్లు ప్రవేశపెడుతున్నాయి. భారతదేశంలో విడు దల అవుతున్న ఈ అదుతమైన ఎలక్ట్రిక్ శ్రేణితో పాటు బలమైన భద్రతా లక్షణాలతో వస్తున్నాయి. ప్రస్తుతం భారత్ భద్రతా పరీక్షను పూర్తి చేసిన అనేక కార్లు భారతదేశంలో ఉన్నాయి అలాగే ఈ వాహనాలకు భద్రతా రేటింగ్ కూడా లభించింది. భారత్ నుండి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన అనేక ఎలక్ట్రిక్ కార్లు భారత మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఈ వాహనాలలో టాటా, మహీంద్రా నుండి శక్తివంతమైన మోడల్‌లు ఉన్నాయి. ఇప్పుడు మారుతి సుజుకి ఎలక్ట్రిక్ కారు పేరు కూడా ఈ జాబితాలోకి వచ్చింది.

మారుతి ఈ-విటారా:

మారుతి సుజుకి భారత మార్కెట్ కోసం తమ తొలి ఎలక్ట్రిక్ కారు అయిన ఇ-విటారాను ఆవిష్కరించింది. ఇ-విటారా జనవరి 2026లో లాంచ్ కానుంది. ఇ-విటారా ఇప్పటికే భారత్ క్రాష్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించి, 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను సంపాదించింది. ఇ-విటారా వయోజన ఆక్యుపెంట్ ప్రొటెక్షన్ లో 32కి 31.49, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 49కి 43 స్కోర్ చేసింది.

5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌తో టాటా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ కార్లలో అనేకం ఇండియా నుండి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను పొందాయి. వీటిలో పంచ్ , హారియర్ , నెక్సాన్ , కర్వ్ ఉన్నాయి.

టాటా హారియర్ పెద్దలకు ఆక్యుపెంట్ ప్రొటెక్షన్ లో 32కి 32, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్ లో 49కి 45 స్కోర్ సాధించింది. పెద్దల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 32కి 31.46 స్కోర్‌ను సాధించగా, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 49కి 45 స్కోర్‌ను సాధించింది.

టాటా నెక్సాన్ ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 32కి 29.86, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్ లో 49కి 44.95 స్కోర్ సాధించింది.

టాటా కర్వ్ పెద్దల విషయంలో ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 32కి 30.81, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 49కి 44.83 స్కోర్ సాధించింది.

మహీంద్రా కూడా 5-స్టార్ రేటింగ్:

భారత మార్కెట్లో టాటా మోటార్స్ తర్వాత అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ కార్లను కలిగి ఉన్న సంస్థ మహీంద్రా. మహీంద్రా ఎలక్ట్రిక్ కార్లలో ప్రయాణికుల భద్రతపై కూడా బలమైన ద ృష్టి పెట్టింది. మహీంద్రాలు భారత్ క్రాష్ పరీక్షలలో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ను పొందాయి. ఈ వాహనాలలో మహీంద్రా 400 9వ, 6 ఉన్నాయి.

మహీంద్రా 400 అడల్ట్ ఆక్యుపెంట్ ప్రొటెక్షనలో 32కి 30.38 స్కోర్‌ను సాధించగా, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 49కి 43 స్కోర్‌ను సాధించింది.మహీంద్రా 9వఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 32కి 32 స్కోర్‌లను, పిల్లల ఆక్యుపెంట్ ప్రొటెక్షన్‌లో 49కి 45 స్కోర్‌లను సాధించింది.మహీంద్రా 6 ప్రొటెక్షన్‌లో 32కి 31.97 స్కోర్‌ను సాధించగా, పిల్లల ప్రొటెక్షన్ లో 49కి 45 స్కోర్‌ను సాధించింది.

# భూత్పూర్‌లో పట్టు బిగిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**19 సర్పంచ్ స్థానలోనూ తమ సత్తా చాటేందుకు యత్నం**

**అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి రాకతో బలపడిన కాంగ్రెస్ పార్టీ**

**సొంత ఖర్చులతో పార్టీ ఎదుగుదలకు కృషి**





**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 05 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగుతోంది. దీంతో తన మద్దతుదారులను గ్రామాలలో సర్పంచిగా నిలబెట్టి ప్రతి ఒక్క స్థానాన్ని కైవసం చేసుకోవాలని జోరు మీద కాంగ్రెస్ పార్టీ దూకుడును ప్రదర్శిస్తోంది. ప్రధానంగా భూత్పూర్ మండలంలో 19 సర్పంచ్ స్థానాలకు గాను 19 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆ పార్టీ నాయకులు శాయాశక్తుల క ృషి చేస్తున్నారు. ముఖ్యంగా మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంతో క ృషి చేసినట్లు కార్యకర్తల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఈసారి భూత్పూర్ మండలంలోని 19 సర్పంచ్ స్థానాలకు గాను 19 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేలా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. కేసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత శాసనసభ ఎన్నికలు రావడంతో గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సాధించి జి.మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆ దూకుడుతో మండలంలో విస్త ృత పర్యటనలు చేస్తూ ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కే సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామాలలో తిరుగుతూ ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలను చేర్చుకుంటూ పార్టీ మరింత బలపడేలా ముందుకు కదులుతున్నారు.

**- భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**

- సర్పంచ్ ఎన్నికలలో తమ మద్దతుదారులు గెలిపించి తమ సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ సమయాత్తం అయ్యింది. అందులో భాగంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీ ఆర్ఎస్ పార్టీ నుంచి, బిజెపి నుంచి పార్టీ నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు వలసలు వస్తున్నారు. ముఖ్యంగా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పోతులమ డుగు, తాటికొండ, మదిగట్ల ,కరివేన కొత్త మొల్గర తదితర గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల నుండి పెద్ద మొత్తంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్ రెడ్డి క ృషితో మరింత వేగంగా ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపునకు క ృషి చేస్తున్నారు.

**- ఈనెల 17న భూత్పూర్ మండలంలో పోలింగ్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా భూత్పూర్ మండలంలోని గ్రామపంచాయతీలకు మూడో విడత కింద ఈనెల 17న ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈనెల ఐదవ తేదీన నామినేషన్ వేసేందుకు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు నామినేషన్ వేసి పోటీకి సిద్ధమయ్యారు. నామినేషన్ల పరిశీలన , గుర్తుల కేటాయింపు అనంతరం సర్పంచ్ అభ్యర్థులు తమ ప్రచారాలకు పదును పెడుతూ ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే భూత్పూర్ పై ప్రత్యేక ద ృష్టి సారించడంతో మండలంలోని 19 సర్పంచ్ స్థానాలకు గాను 19 స్థానాలను ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ బల పరిచిన మద్దతుదాలు గెలిచి తీరాలని ఎమ్మెల్యే గట్టిపట్టు మీద ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ మద్దతు దారులకు ఓటు వేసేలా నాయకులు ప్రచారస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. దీంతో ఈనెల 17వ తేదీన గుర్తు మండలంలోని సర్పంచ్ అభ్యర్థుల భవిత్యం తేలనుంది.







# నెలకు రూ.9,250 ఆదాయం

**ఈ అద్భుతమైన పోస్టాఫీస్ పథకం గురించి తెలుసా..?**

పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో చాలా మంది ప్రజలు పొదుపు పథకాల వైపు చూస్తున్నారు. సురక్షితమైన ఆదాయాన్ని కోరుకుంటున్నారు.ముఖ్యంగా రిటైర్‌మెంట్ అయిన వారు, గ ృహిణులు, నెలవారీ స్థిర ఆదాయం కావాలనుకునే వారికి పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకం ఒక అదుతమైన ఎంపికగా నిలుస్తోంది. భారత ప్రభుత్వం మద్దతుతో నడుస్తున్న ఈ పొదుపు పథకం.. పెట్టుబడిదారులకు 5 సంవత్సరాల పాటు స్థిరమైన నెలవారీ ఆదాయాన్ని అందిస్తుంది. ఈ పథకంలో ఒకసారి పెట్టుబడి పెడితే దానిపై వచ్చే వడ్డీ మొత్తాన్ని ప్రతి నెలా చెల్లిస్తారు. ఈ కారణంగానే అన్ని వర్గాల ప్రజలు ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు.




**గరిష్ట పెట్టుబడి పరిమితి ఎంత?**

ఈ పోస్ట్ ఆఫీస్ పథకం ప్రధానంగా స్థిర ఆదాయంపై ద ృష్టి పెడుతుంది. ఈ పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు. ఖాతా తెరవడానికి కనీసం రూ.1,000 పెట్టుబడి పెట్టాలి. సింగిల్ అకౌంట్‌లో గరిష‘ంగా రూ.9లక్షలు, జాయింట్ అకౌంట్‌లో అయితే గరిష్టంగా రూ.15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. పెట్టుబడి పెట్టిన 5 సంవత్సరాల పాటు వడ్డీ రేటు స్థిరంగా ఉంటుంది. వడ్డీనీ ప్రతి నెలా చెల్లిస్తారు. మెచ్యూరిటీ తర్వాత డిపాజిట్ చేసిన మొత్తాన్ని తీసుకోవచ్చు.

**వడ్డీ లెక్క ఎలా?**

ప్రస్తుత వడ్డీ రేటును 7.4శాతంగా ఉంది. ఉదాహరణకు మీరు రూ. 1,50,000 పెట్టుబడి పెడితే, మీకు నెలకు సుమారు రూ. 962.50 వడ్డీ లభిస్తుంది. మీరు ఈ మొత్తాన్ని రెట్టింపు చేసి రూ. 3,00,000 పెట్టుబడి పెడితే, మీరు నెలకు రూ. 1,925 పొందుతారు. సింగిల్ ఖాతాలో గరిష్ట పరిమితి అయిన రూ. 9,00,000 పెట్టుబడి పెట్టినట్లయితే, మీకు నెలకు సుమారు రూ. 5,550 నుండి రూ. 5,775 వరకు వడ్డీ లభిస్తుంది. అదే విధంగా జాయింట్ అకౌంట్‌లో గరిష్టంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు నెలకు దాదాపు రూ. 9,250 వడ్డీ లభిస్తుంది. మీ నెలవారీ ఆదాయం మీరు పెట్టుబడి పెట్టే మొత్తంపై ఆధారపడి ఉంటుందని గమనించాలి.

**ఖాతా తెరవడం ఎలా?**

ఈ నెలవారీ ఆదాయ పథకాన్ని పోస్టాఫీసుకు వెళ్లి ఈజీగా ఓపెన్ చేయవచ్చు. మీరు దరఖాస్తు ఫామ్‌తో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలి. పోస్టాఫీసు నుండి దరఖాస్తు ఫామ్‌ను తీసుకొని పూర్తిగా పూరించాలి. స్థిరమైన, సురక్షితమైన ఆదాయం కోసం చూస్తున్న పెట్టుబడిదారులకు పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒక బెస్ట్ ఆప్షన్.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం । తెలంగాణ
6 డిసెంబర్ 2025
www.ninadam.co.in

### వాసవీ శివనగర్‌లో సీసీ రోడ్డు పనులు

## పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, డిసెంబర్5 (నినా దం) :** చర్లపల్లి డివిజన్ వాసవీ శివనగర్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యు రాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు నాణ్యతతో వేగం గా పూర్తి చేయాలని సూచించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలను త్వరగా పరిష్క రించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవి శివనగర్ మాజీ అధ్యక్షుడు, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసి) నాగిళ్ళ బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వాసవి శివనగర్ కాలనీ వాసులు నాగిళ్ల నరసింహారెడ్డి, మాదిరెడ్డిచంద్రశేఖర్ రెడ్డి, సూర్య ప్రకాష్, డాక్టర్ కే బాలరాజ్ గౌడ్, నా రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బి వెంకటేశ్వర ప్రసాద్, రాగిడి శ్రీనివాసరెడ్డి, శేఖర్ ప్రవీణ్ రెడ్డి, నాగిళ్ల జ్యోతి, నారెడ్డి మమత, కవిత, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## గరీబోళ్లను ఆదుకోవడమే సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్య ఉద్దేశం

### మాజీ కార్పొరేటర్ నవీన్ కుమార్



**జవహర్ నగర్, డిసెంబర్5 (నినాదం):** గరీబోళ్లను ఆదుకోవడమే సీఎం రిలీఫ్ ఫండ్ యొక్క ముఖ్య ఉద్దేశమని జిహెచ్ఎంసి జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి జవహర్ నగర్ 25వ డివిజన్ల లో ఉన్న ఉండ వల్లి రమ్యక ృష? ఇటీవల అనారోగ్యానికి గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 24 వేల రూపాయలు చెక్కు మంజూరు అయింది. ఈ సందరరేగా 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జమాల్ పూర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని గరీబోళ్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ముఖ్యమంత్రి నిధి నుండి అందడం ముదాబావమన్నారు. ఆపన్నులను ఎల్లవేళలా తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవడం ప్రభుత్వ ఘనత అన్నారు. అనంతరం ఉండవల్లి రమ్యక ృష? కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసీలో గ్రామాలు కలపడం

## పేద ప్రజలకు తీవ్ర అన్యాయం

### నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



**కీసర, డిసెంబర్5 (నినాదం) :** కీసర మండల పరిధిలోని గ్రామాలను జిహెచ్ఎంసి లో కలపడం పట్ల అభివ ృద్ధిలో వెనుకబడుతాయని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాగారంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి కీసర మండలంలో అభివృద్ధికి వెనుకబడిన అంకిరెడ్డిపల్లి నర్సంపల్లి , తిమ్మాయిపల్లి , యాద్గార్ పల్లి ,బోగారం తదితర గ్రామాలు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నాయని అలాంటి గ్రామాలను జిహెచ్ఎంసిలో విలినం చేయడం సమంజసంకాదన్నారు. మున్సిపాలిటీలు కార్పొరేషన్ జి హెచ్ హెమ్ సి లో విలీనం చేయడం వలన సామాన్య పేద ప్రజలకు పెను భారం మోయాల్సి వస్తుందన్నారు. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించి అభివ ృద్ధి చేయాలన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం : పావని శశిధర్ రెడ్డి



**సిద్దిపేట (కొండపాక)నినాదం:** ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని, గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడమే తన కర్తవ్యమని జప్తి నాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి లక్కిరెడ్డి పావని శశిధర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో జప్తి నాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆమె శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందరరేగా లక్కిరెడ్డి పావని శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా తనను ఆశీర్వదించాలని ప్రజల మధ్యలో ఉంటూ అనుక్షణం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను తీరుస్తానని గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలిపారు.

## జంగపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక



**సిద్దిపేట(దుబ్బాక) నినాదం :** అక్బర్ పేటభుంపల్లి మండలం పరిధిలోని జంగపల్లి గ్రామంలో సర్పంచ్ నీ ఏకగ్రీవ ఎన్నిక జరగడంతో గ్రామంలో ఆనం దం నెలకొంది. ఈ సందరరేగా మిరుదొడ్డి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మెర సం యుక్త శ్రీధర్ గుప్తా నూతన సర్పంచ్‌తో పాటు గ్రామ పాలక సిబ్బందిని ఘనంగా శాలువా లతో సత్కరించారు. గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికపై సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధి వైపు కొత్త దిశలో ప్రయాణం మొదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివ ృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామని నూతన సర్పంచ్ ఈ సందరరేగా పేర్కొన్నారు.

## ఈశ్వర్ చారి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇతర ముఖ్య నేతలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ల విధానంలో అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం ముందు జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ కు చెందిన సాయి ఈశ్వర్ చారి (30) సంవత్సరాలు గురువారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మ ృతి చెందిన సాయి ఈశ్వర్ చారిని శుక్రవారం తన స్వస్థలం జగద్గిరిగుట్ట బీరప్ప నగర్ కు తీసుకురావడంతో బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద,ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ , జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ఈశ్వర్ చారి మ ృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సాయి చారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

## ప్రజలను భాగస్వాములను చేస్తూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్5 (నినాదం) :** కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ జంట సర్కిలైన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా గాజుల రామారం సర్కిల్ పరిధిలో వివిధ అభివ ృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు మంజూరు కాగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో 3.50 కోట్ల రూపాయలు మంజూరవగా, జంట మున్సిపల్ సర్కిల్లో పరిధిలోని పలు కాలనీలలో చేపట్టవలసిన రోడ్డు



నిర్మాణ పనులు, స్మశాన వాటికల అభివ ృద్ధి పనులు, పార్కుల అభివ ృద్ధిపై ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరైన నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, స్మశానవాటికల అభివ ృద్ధి, పార్కుల అభివ ృద్ధి వంటి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అభివ ృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో గాజుల రామారం ఉప కమిషనర్ మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ లు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### రత్నప్రభకు మహతిర్

## గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు



**హైదరాబాద్, డిసెంబర్ 5 (నినాదం) :** కర్ణాటక ప్రభుత్వం మాజీ ప్రధాన కార్యదర్శి, ఉబుంటు కన్సార్టియం వ్యవస్థాపక అధ్యక్షురాలు రత్నప్రభకు మలేషియాలోని బ్రిక్స్ ఆసియన్ ఛాంబర్ ప్రతిష్టాత్మక డాక్టర్ మహాతిర్ గ్లోబల్ లీడర్షిప్ అవార్డును అందజేసింది. బ్రిక్స్ ఆసియన్ కౌన్సిల్ అధ్యక్షుడు, నైజీరియా రాయబారి థాయలన్ నాథన్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అనుకున్నారు. పాలన, సంస్థాగత బలోపేతం, సమాజ కేంద్రీకృత అభివ ృద్ధికి ఆమె చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేశారు. అవార్డును అందుకున్న సందరరేగా రత్నప్రభ మాట్లాడుతూ అవార్డు ద్వారా లభించిన ఈ గుర్తింపు ఉబుంటుకు ఒక శుభారంభం, కానీ ఇది మా లక్ష్యాన్ని మార్చదని మరింత పటిష్టపరుస్తుందన్నారు. అవార్డులతో సంబంధం లేకుండా తాము 10,000 మంది మహిళా వ్యవస్థాపకులను చేరుకోవడం, వారికి డిజిటల్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వడం, 100 సంఘాలకు విస్తరించామన్నారు. ఎగుమతులను సులభతరం చేయడం, భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలతో భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం కొనసాగిస్తామన్నారు.

### నేరాల నియంత్రణ ప్రజల భద్రత

## సీసీ కెమెరాలు అత్యంత కీలకం

### సీఐప్రశాంత్



**అల్వాల్, డిసెంబర్ 5 (నినాదం) :** నేరాల నియంత్రణ ప్రజా భద్రత సీసీ కెమెరాలు అత్యంత కీలకమని అల్వాల్ సీఐ ప్రశాంత్ అన్నారు.బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బందితీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం దేవాలయంలో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ,ఆలయ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఆశయంతో పని చేస్తా : ఆరెపల్లి శ్రీనివాస్



**సిద్దిపేట (కొండపాక) నినాదం:** ఆశతో కాకుండా ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చానని ప్రజాసేవ చేసి గ్రామ రూపురేఖలు మార్చాలనే సంకల్పంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్లు దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆరెపల్లి శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ క్లస్టర్ లో దుద్దెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం ఆయన నామినేషన్ వేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటన్నిటిని పరిష్కరించి ప్రజలందరికీ ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ ఫలాలను అందిస్తానని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలను అందజేయడానికి క ృషి చేస్తానని, గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, కోతులను పట్టించి అడవికి పంపిస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తానని తెలిపారు. దుద్దెడ గ్రామం అభివ ృద్ధి చెందాలంటే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**మహేశ్వరం, డిసెంబర్ 5 ( నినాదం) :** సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. చారకొండ మండల కేంద్రంలో చారకొండ సర్పంచ్ అభ్యర్థి బలరాం గౌడ్ గారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న... డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది , ప్రజలకు సంక్షేమ పథకాలు అభివ ృద్ధి పనులు జరుగుతాయి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు చాలా సంత ృప్తితో ఉన్నారు వారే గ్రామ అభివ ృద్ధికి సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి సిద్ధమై ఉన్నారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత మాటలు నమ్మవద్దని సూచిస్తున్నాం చారకొండ మండలం కేంద్రంలో అభివృద్ధి పనులపై అవగాహన కలిగిన నాయకుడు సర్పంచి అభ్యర్థి బలరాం గౌడ్, ముందుగా



గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికి అనంతరం నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు, ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ , స్థానిక మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, డిసెంబర్5 (నినాదం) :** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద పాలిట వరం సీఎం ఆర్ ఎఫ్ అని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రితో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి సంబంధించిన మంత్రుల ద్వారా సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మొత్తం 1 సీఎంఆర్ఎఫ్ చెక్కు 4 ఎల్ ఓ సిలను కలిపి 7,10,000 విలువగల చెక్కులు క్రింది డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు అందజేశారు. మచ్చ బొల్లారం వరలక్ష్మి1,50,000. నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన చిట్టెమ్మకు 1,50,000.కె. మురళీధర్60,000. వినాయక్ నగర్ కు చెందిన పి సాయిలు1,50,000 మల్కాజ్గిరికె. సిద్ధార్థ్ 2,00,000. సీఎం ఆర్ ఎఫ్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందరరే గా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ సహాయాన్ని వేగంగా అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలు అందరికీ



అందుబాటులో ఉండేలా ఎల్లప్పుడూ క ృషి చేస్తామని చెప్పారు. ప్రతి కుటుంబం సంక్షేమం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దీని ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, డోలి రమేష్ శోభన్ బాబు,తులసి సురేష్ సర్వే నరేష్ ఫరీద్, చిందం శ్రీనివాస్ రెడ్డి, శివ గౌడ్ సాయి గౌడ్ సుమన్ గౌడ్ రమేష్ రవీందర్, సంపత్ యాదవ్ , పవన్ , లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సీనియర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర్లు తల్లి బి. క ృష?మ్మ స్మ ృత్యర్థం, ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి వేడుకలను శుక్రవారం కూకట్ పల్లి ప్రెకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కళ పత్రిక ప్రత్యేక సంచికను ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలుగు నేల ఉన్నంత కాలం ప్రతి ఇంట, ప్రతి వేదిక, ప్రతి గుడిలో ఘంటసాల పాటలు మారుమ్రోగుతూనే వుంటాయని అన్నారు. ఘంటసాల స్వరం దేవుడిచ్చిన గొప్ప వరం అని, ఘంటసాల పాటలు అజరామరం అని కొనియాడారు. ఘంటసాల పాటలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని, అలసిన మనసును సేద తీరుస్తాయని అన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన పాత్రికేయ శిరోమణి వెంకటేశ్వర్లు అని, ఆయన గాయకుడుగా కూడా గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు. సినీ నేపథ్య గాయకుడు, సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవివర్మ మాట్లాడుతూ ఘంటసాల పాటలు ఎన్ని సార్లు విన్నా తనివి తీరదని, ఘంటసాల పాడిన పాటలు పాడుతూ ఎందరో గాయకులు ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడు అని, ఇన్నేళ్లు అయినా ఘంటసాల స్వరాన్ని మించిన స్వరం మరొకటి రాలేదన్నారు. తెలంగాణలో మూడు దశాబ్దాల పాత్రికేయుడిగా తనదైన గుర్తింపు పొంది మంచికి మారుపేరుగా నిలిచిన జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు సేవలను గుర్తించి కళ పత్రిక ప్రత్యేక సంచిక విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు జర్నలిజం, గానం రెండూ ప్రాణం అన్నారు. ఘంటసాల, బాలూ పాటలు ఇష్టమని, అందుకే ప్రత్యేక సమయం కేటాయించి సంగీత విభావరి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎసిపి కడారు వెంకటరెడ్డి, ఎసిపి వేముల భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, సాంఘిక సంక్షేమ శాఖ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, బిసి సంక్షేమ సంఘం నేత తేళ్ల హరిక ృష?, తదితరులు పాల్గొని ఘంటసాలకు, బి.క ృష?మ్మ కు నివాళులు అర్పించారు. ప్రెకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గాయకులు రవివర్మ, బి. వెంకటేశ్వర్లు, లాలయ్య, పి.శ్రీనివాసరావు, రాధికాశర్మ తదితర 20 మంది గాయకులతో ఎనిమిది గంటల పాటు జరిగిన ఘంటసాల పాటల విభావరి ఆహుతులను అలరించింది.

## రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి

### ఆలే శ్యామ్ కుమార్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని, భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ అన్నారు. శుక్రవారం కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవ ృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లీనిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయుఃవ ృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు బైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ఠ రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడు ప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు.



కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాలను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, ఎస్ బి ఐ రిటైర్డ్ ఏజీఎం బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్రరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి చేసినందుకు మాజీ ఎమ్మెల్యేకు కాలనీవాసలు కృతజ్ఞతలు



**అల్వాల్, డిసెంబర్ 5 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డైనమిక్ లీడర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్ బస్తీలో పర్యటించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోట లక్ష్మీకాంత్ రెడ్డి కొన్ని రోజుల క్రితం బస్తీ పెద్దలు కాలనీ కమిటీ కాలనీ సమస్యల గురించి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ద ృష్టికి తీసుకురావడంతో మైనంపల్లి అధికారులతో మాట్లాడి నిధులు మంజూరి చేయించారు. కాలనీ పెద్దలు ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్ పైన బడి పిల్లలకు సెక్యూరిటీ లేనందున గ్రిల్స్ వేయించాలని కోరిన వెంటనే మైనంపల్లి ట్రస్ట్ ద్వారా 50వేల రూపాయలు లక్ష్మీ కాంత్ రెడ్డి ద్వారా బస్తీ పెద్దలకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి కృష? గౌడ్, టీ సంజీవ్ కుమార్, బాల్ పీర్, కేబుల్ శేఖర్, సాయికుమార్ నరేష్, వెంకట్ రావు, బస్తి నాయకులు ఆర్ మధు, పెద్ద బాల మాషయ్య, ఆర్ బలరాం, బి, పారశురాం, బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు..
# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం):** మొదటి విడత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మొదటి విడత ఎన్నికలు జరిగే గోపాల్ పేట,రేవల్లి మండలాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. తుది జాబితాలో నిలిచిన పోటీ చేసే అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులను తెలియచేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీన పోలింగ్ సిబ్బందికి మండల కార్యాలయాల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే పోలింగ్ సిబ్బంది నుండి ఫారం 17, డ్యూటీ ఆర్డర్ కాపీ చూసి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వెనకాల ఖచ్చితంగా రిటర్నింగ్ అధికారి సంతకం ఉండాలని లేనిపక్షంలో ఓటు చెల్లదన్నారు.సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ చేశారా? ఎంతమంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పరిశీలించారు.సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పంపిస్తే ఓటరు



జాబితాలో పోస్టల్ బ్యాలెట్ జారీచేసినట్లు మార్క్ చేశారా లేదా అని తనిఖీ చేశారు. డిసెంబర్ 11న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, రూట్ వారిగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అప్రమత్తం చేశారు.



ఎన్నికలు పూర్తి అయి ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్ లో అప్పగించే వరకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గోపాల్ పేట ఎంపీడీఓ డా.ఆయేషా అంజుం, తహసిల్దార్ తిలక్ రెడ్డి, రేవల్లి ఎంపీడీవో ఎ. కీర్తన,తహసిల్దార్ లక్ష్మీ, ఎంపీఓ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఈవీఎం గోదాముకు భద్రతా చర్యలు తీసుకోవాలి
### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం):** ఈవీయం గోదాముకు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.వనపర్తి మండల తహసిల్దార్ కార్యాలయం వెనుకభాగంలో ఉన్న ఈవీయం గోదాం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్.ఖీమ్యా నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈ ఈవీయం ల భద్రతను పరిశీలించారు. యంత్రాలు సిసి టివి లతో ఉన్న భద్రతను పరిశీలించారు. పోలీస్ బందోబస్తు ఎలా ఉంది, విధుల నిర్వహణపై అడిగి తెలుసు కున్నారు. ఈవీయంల భద్రతపై ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి నుంచి పెద్దిరాజు, టిడిపి నుంచి కొత్త గొల్ల శంకర్, బీఎస్పీ కుమార స్వామి, కాంగ్రెస్ నుండి ఎన్ త్రినాథ్, సిపిఎం పరమేశ్వర చారి, బీఆర్ఎస్ నుంచి జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో మైథిలికి ద్వితీయ బహుమతి



**మిర్యాలగూడ డిసెంబర్ 5(నినాదం):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి పాటల పోటీలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన యువ గాయని వై.మైథిలికి ద్వితీయ బహుమతి మెడల్, ప్రశంసాపత్రం, రూ.3వేలు నగదు సాధించారు. ఈ నెల 4న ఏపీ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రాగసుధా కళాపరిషత్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో వందమంది గాయనీ గాయకులు పాల్గొన్నారు. పోటీల్లో సుఖదుఃఖాలు చిత్రంలోని ఇది మల్లెల వేళయనీ ఇది వెన్నెల మాసమని ప్రసిద్ధ గాయని పి. సుశీల పాడిన పాటనీ మైథిలి అద్భుతంగా పాడి ద్వితీయ బహుమతి పొందింది. మిర్యాలగూడ మైథిలి కల్చరల్ ఆర్ట్స్ ఈవెంట్స్ మైథిలి నిర్వహిస్తున్నారు. మైథిలిని నవ్యకళా నికేతన్ వ్యవస్థాపకులు తడకమళ్ళ రామ్ రంగారావు, కళాసంస్థ నిర్వాహకులు కందుకూరి సుదర్శన్, శ్రీనివాసాచారి, మురళీధర్, సత్యనారాయణచారి, వాసవి ఆర్ట్స్ అధ్యక్షుడు ఈశ్వరరావులు అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు సరిచూసుకోవాలి

### ప్రణాళిక ప్రకారం ఎన్నికల నిబంధనలు అమలుచేయాలి
### కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, డిసెంబర్ 5(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పక్క పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులతో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అన్ని చర్యలు తీసుకొని ముందుకు సాగడం జరుగుతుందని ప్రతి ఒక్కరి విధులను వారికి తెలిసే విధంగా పలు శిక్షణ తరగతులు మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించడం జరిగిందని, ప్రతిదీ పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లా సీనియర్ అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారి వారి మండలాలలో ఎన్నికల విధులు నిర్వహించే రూట్ మ్యాప్ ప్రకారం అన్ని సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్, ర్యాంప్, తదితర



సౌకర్యాలను ముందే సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రవాణా పోస్టల్ బ్యాలెట్, తదితర ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం పక్కాగా నిర్వహించాలని తెలిపారు. పోలీస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల వారందరూ ప్రోటోకాల్ ప్రకారం సమన్వయంతో కలిసి ఎన్నికల విజయవంతనికి కృషి చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్ ట్రైనింగ్స్, తదితర సిబ్బందికి మిగిలిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

### కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ (నినాదం):** కోదాడ డివిజన్ పరిధిలో ఇతర రాష్ట్రాల నుండి అనుమతులు లేకుండా ధాన్యాన్ని రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని.. ఈ అక్రమ రవాణాను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం తన కార్యాలయంలో దాన్యం అక్రమ రవాణా శాంతిభద్రతలు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వివరణ ఇస్తూ ఆయన కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు.. అక్రమ రవాణా అని అరికట్టేందుకు డివిజన్ పరిధిలో 6 చెక్పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.. ఈ చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు తమ పోలీస్ సిబ్బంది నిఘా లో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు..



అనుమతులు లేకుండా సరైన పత్రాలు లేకుండా దాన్యం రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.. ఇందులో భాగంగా ఇప్పటివరకు ఏడు లారీలు ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్టు వెల్లడించారు.. పౌరసరఫరాల శాఖ సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ ను కొనసాగిస్తున్నట్టు పేర్కొన్నారు.. నిబంధన ఉల్లంఘించి రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా సమస్యకు గ్రామాలను గుర్తించామన్నారు. కోదాడ నియోజకవర్గంలో 120 గ్రామపంచాయతీలను పరిశీలించగా అందులో 77 గ్రామాలను సమస్యలున్న గ్రామాలుగా పరిగణించి అక్కడ అదనపు బలగాలను మోహరింప చేస్తున్నామన్నారు.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని.. ప్రజలలో ఎన్నికలపై అవగాహన పెంచేందుకు.. శాంతి భద్రతల పరిరక్షణకు వినూతుల చర్యలు చేపట్టడంలో భాగంగా పోలీస్ కళాజాతాను గ్రామాలలో తిరుగుతూ అవగాహన కల్పిస్తాయన్నారు. ఎన్నికలు జరుగుతున్నపుడు.. సాధారణ సమయంలో కూడా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి స్పష్టం చేశారు.

## సర్పంచ్ బరిలో భూక్యా జానకి



**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 05(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్యా జానకిరాములు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.మూలమర్రి తండా నుండి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.మూలమర్రి తండా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికే ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించొద్దు
### ఏఎస్పి నరేష్



**మహాదేవపూర్ డిసెంబర్ 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మహాదేవపూర్, ఎలికేశ్వరం గ్రామాలలోని నామినేషన్ కేంద్రాలను భూపాలపల్లి ఏఎస్పి నరేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించద్దని పోలీసులకు సూచించారు. వివాదాలకు తావివ్వకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఆయన వెంట మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్ తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## ర్యాష్ డ్రైవింగ్ కేసులో లారీ పట్టివేత

**మహదేవపూర్ డిసెంబర్ 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ర్యాష్ డ్రైవింగ్ తో వెళ్తున్న లారీని మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నాంపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి అనే లారీ డ్రైవర్ తాగిన మైకంలో లారీని ఓవర్ స్పీడ్ తో అజాగ్రత్తగా నడిపినందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



**మహాదేవపూర్ డిసెంబర్ 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కు చెందిన సోదరి అంకుల్ మొబైల్ ఫోన్ మహాదేవపూర్ బస్టాండులో పోగొట్టుకోగా మొబైల్ ను 5 నిమిషాలలో కనుక్కొని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు. మొబైల్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్ ను సంప్రదించిన బాధితుడు స్పందించిన పోలీసులు ఐదు నిమిషాలలో అందించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మిర్యాలగూడ, డిసెంబర్ 5 (నినాదం):** కల్లేపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే. నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారందరికీ మాజీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ హయాంలో మనం కల్లేపల్లి గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండి. యూసుఫ్ ,కుందూరు వీర కోటిరెడ్డి ,ఆంగోతు హాతీరాం నాయక్ ,పాచు నాయక్, మేఘ నాయక్, పందిర్ల ఆంజనేయులు, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు నాయక్, BRS అభ్యర్థి భాషా నాయక్ తదితరులు మరియు పార్టీలో చేరిన వారు మాలోత్ పూరణ్ సింగ్, వాంకుడోత్ సేవ, ధీరావత్ శ్రీను, మాలోత్ మాలు, పాల్తియా రమేష్, పాల్త్య మాలు, ధీరావత్ సైదా, భూక్యా బాల తదితరులు చేరారు.

# రైతులకు బాసటగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్






### గ్రామ పంచాయతీల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం
### స్థానిక సర్పంచ్ ఎన్నికలలో
### బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి..
### మరిపెడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 05(నినాదం):** రైతులకు రైతు బాంధవుడుగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ అని మాజీ జెడ్పిటిసి తేజవత్ శారద రవీందర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు 24 గంటల ఉచిత కరెంటు,సాగునీరు,పంట పెట్టుబడి సహాయార్థం రైతుబంధు,రైతు అకాల మరణం చెందితే రైతు బీమా,పట్టణ ప్రగతి,పల్లె ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డోర్నకల్ నియోజకవర్గానికి రోడ్ల మాయంగా తీర్చిదిద్దారన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో మరిపెడ మండలంలో నిల్చున్న బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.మూలమర్రి తండా సర్పంచ్ అభ్యర్థిగా తేజవత్ నెహ్రూ నాయక్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. గుండెపుడి గ్రామ సర్పంచ్ గా లకావత్ రవి కుమార్ నాయక్, చదువుకున్న యువకుడు,కొట్య తండా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తేజవత్ బాలాజీ నాయక్ గ్రామంలో ఉంటూ,గ్రామ సమస్యలపై అవగాహన కలిగిన నాయకుడిగా పేరు ప్రతిష్టలు ఉన్నాయి.బీఆర్ఎస్ పార్టీ నుండి యలమంచిలి తండా సర్పంచ్ అభ్యర్థిగా మంగీలాల్ నామినేషన్ దాఖలు చేశారు.అనేపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కల్వరూ శిరీష నామినేషన్ దాఖలు చేశారు.విద్యావంతురాలు గ్రామ సమస్యలపై పట్టు ఉన్న నాయకురాలు,సర్పంచిగా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.వెంకట్యా తండా సర్పంచ్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గుగులోత్ మాలి సూర్య నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా చేశారు. ఎల్లంపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గండి రాధమ్మ గ్రామ ప్రజలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

బాల్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ జరుపుల కాలు నాయక్ తండా ప్రజలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.మరిపెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ గా నామినేషన్ వేశారు.తానంచెర్ల టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా సీత అంజి నామినేషన్ వేశారు.వెంకంపాడు టిఆర్ఎస్ అభ్యర్థిగా తప్పెట్ల విజయ్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో నూకల కిషన్ రెడ్డి మాజీ సర్పంచ్,యామిని రామ్మూర్తి పార్టీ అధ్యక్షులు,పులుసు చిరంజీవి,శాస్త్రి,గండి మహేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ మాజీ సర్పంచ్,దిగిజార్ల ముకేశ్,గంధసిరి కృష్ణ,మంద వేంకన్న,శ్రీనివాస్,బీమా నాయక్,జగదీష్ రెడ్డి,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు,యువకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఎంపీయూపీఎస్‌లో కిశోర రక్ష కార్యక్రమం

**నల్లబెల్లి, డిసెంబర్ 5(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కిశోర రక్ష ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే దిశగా మండలంలోని గోవిందాపూర్ పీహెచ్సీ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో శుక్రవారం కొండాపూర్ ఎంపియూపీఎస్ పాఠశాలలో కిశోర రక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సాంబమూర్తి, హెల్త్ అసిస్టెంట్ డాక్టర్ అఖిల విద్యార్థులకు శారీరక–మానసిక ఆరోగ్య రక్షణపై లోతైన మార్గదర్శకత్వం అందించారు. కిశోర వయస్సులో తరచూ ఎదురయ్యే రక్తహీనత, అనీమియా, వ్యక్తిగత శుభ్రత లోపాలు, మానసిక ఒత్తిడి, అలవాట్ల దుష్ప్రభావాలు వంటి అంశాలను స్పష్టమైన ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించేటప్పుడు రోజువారీ ఆహారంలో ఉండాల్సిన విటమిన్లు, ఖనిజ లవణాలు, ఐరన్, ప్రోటీన్ పరిమాణాన్ని వివరించారు. బాలికలు ఐరన్ మాత్రలు నియమితంగా తీసుకోవాల్సిన అవసరాన్ని డాక్టర్లు వెల్లడించారు. కిశోర దశ భవిష్యత్తుకు బాటలు వేసే కీలక దశ,ఈ సమయంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక సమస్యలు వస్తాయి వైద్యులు హెచ్చరించారు. వైద్యుల ప్రసంగాల అనంతరం విద్యార్థులు వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ప్రశ్నలు అడిగారు. వారికి



డాక్టర్లు సమగ్రంగా సమాధానాలు అందించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ సుజాత నిర్మాణాత్మక సూచనలు చేస్తూ చిన్న పిల్లల్లో ఆరోగ్యకరమైన అలవాట్లపై వివరణ ఇచ్చారు. ఉపాధ్యాయులుమాట్లాడుతూఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంపుకు ఎంతో దోహదం చేస్తాయని అభినందించారు. పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన గోవిందాపూర్ పీహెచ్సీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల నుంచి వచ్చిన ఉత్సాహాన్ని చూసి భవిష్యత్‌లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైద్య బృందం సిద్ధత వ్యక్తం చేసింది.

# క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ధైర్యాన్నిస్తాయి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 5( నినాదం):** క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసంతో పాటు,శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయం లో 15 వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. మాట్లాడుతూ క్రీడల ద్వారా సహజసిద్ధంగా విలువలు, జట్టు భావన, పట్టుదల, కృషి సమయపాలన విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందన్నారు. ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయని, అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక క్రీడను అభ్యసించే అలవాటు చేసుకోవాలన్నారు.కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదువుకొని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అంతకుముందు మార్చ్ ఫాస్ట్, రన్నింగ్, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ




ప్రిన్సిపల్ జి. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పిఈ టీ ఉత్కర్ష తదితరులు పాల్గొన్నారు.

# హెూరాహెూరీగా సాగిన నామినేషన్ల ప్రక్రియ

### సర్పంచ్‌గా నామినేషన్
### దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 05(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో స్థానిక ఎన్నికలలో అధిక సంఖ్యలో సర్పంచ్ అభ్యర్థులు గెలిచే విధంగా ప్రణాళికలు రచించుకున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం చివరి రోజు కావడంతో మరిపెడ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థులు బారులు తీరారు.గుండెపూడి కాంగ్రెస్ అభ్యర్థి పెద్దపులి శ్రీను,బురహానపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగ్గిళ్ళ వెంకటమ్మ,గిరిపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా,బానోత్ సైదమ్మ బాలాజీ,ఎల్లంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి గండి సుమలత,ఆనేపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మలికంటి వసుమతి యాకయ్య,సోమ్లా తండా గ్రామపంచాయతీ బదిలీ బిచ్చ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థులు గా వాల్య తండా గ్రామపంచాయతీ తేజావత్ నాగ నాయక్,అజ్మీర తండ గ్రామపంచాయతీ అజ్మీర రవి,మరో అజ్మీర తండా స్వతంత్ర అభ్యర్థి బానోత్ రవి నామినేషన్ దాఖలు చేశారు.శుక్రవారం ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్లు స్వీకరించారు.శుక్రవారం సాయంత్రం 5 గంటలకు



నామినేషన్ల సమయం ముగిసింది. ఈ నెల 6న నామినేషన్లు పరిశీలించి చెల్లుబాటైన నామినేషన్ల వివరాలు ప్రకటిస్తారు. అప్పీళ్లు స్వీకరించి మరుసటి రోజున పరిష్కరిస్తారు.నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు.ఈ నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గండి వీరభద్రం,కేసముద్ర మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,నల్లు శ్రీకాంత్ రెడ్డి,మచ్చ వెంకట నరసయ్య,గడ్డం దామోదర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,సూరబోయిన ఉప్పలయ్య, యువ నాయకులు బానోత్ నరేష్,గుగులోత్ రెడ్డి,పాషా,మాజీ సర్పంచ్ భూక్యా సరిత కృష్ణ నాయక్,తేజవత్ సురేష్,అనిల్,అభి నాయక్,తేజవత్ వాలియా, చంద్రయ్య,రంగయ్య,సత్యం, మైసయ్య, హుస్సేన్,బానోత్ సైదుల్,నాగులు,మైసయ్య,హాతిరం,బిచ్చు,కిషన్, భూక్యా శ్రీనివాస్,అజ్మీరా రెడ్డి,సోములు, మాజీ సర్పంచ్ అజ్మీరా తండా శ్రీను,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మహదేవపూర్ డిసెంబర్ 5, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని మోదేడ్ లో శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శించారు. మోదెడు గ్రామానికి చెందిన మడే లింగయ్య, కురుసం సమ్మయ్యలు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్, పలిమెల మండలాల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు,జవ్వాజి తిరుపతి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నోబెల్ హై స్కూల్ విద్యార్థికి
# జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రథమ బహుమతి



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 05(నినాదం):**
నోబెల్ హై స్కూల్ విద్యార్థికి జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రథమ బహుమతి లభిం చిందని పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రాజా తెలిపారు. రామగుండం ఎన్టిపిసిలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో నోబెల్ హైస్కూల్ పెద్దకల్వల విద్యార్థినికి జిల్లా ప్రథమ బహుమతినీ ఢిఈఒ శారద చేతులమీద బహుమతిని అందజేశారు. నోబెల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సిరి మౌని 8వ తరగతి చదువుతున్న పల్లవి ప్రియదర్శిని లు వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంపై ఉపాధ్యాయులు యమున మరియు షబానా సహాయంతో ప్రాజెక్టు నిర్వహించారు. దీనిలో వాడి పడేసిన ప్లాస్టిక్ పదార్థాలను సేకరించి ప్రాసెస్ చేసి డాంబర్ తో కలిపి రహదారులను నిర్మించవచ్చని,దీనివలన వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చునని నిరూపించినారు. ప్రధానోపాధ్యాయురాలు మరియు కరస్పాండెంట్ ప్రనితా మోహన్ రాజాలు విద్యార్థులను అభినందించారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు జరిగేలా చర్యలు
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్05(నినాదం):**
నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 6న పిఓ, ఎపిఓ లకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలని అన్నారు. పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలనీ అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 05 (నినాదం):**
విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్‌ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కోరారు. ఆన్‌లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలోఉపాధ్యాయుల బోధనా తీరు,పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు,విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం,తరగతి గదిలో గమనించిన లోపాలు ఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు.తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందర్భంలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిం చాలని కలెక్టర్ అన్నారు. హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**మంథని డిసెంబర్ 5( నినాదం):**
మంథని నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో సక్రమంగా అమలు



చేయుటకు నీతి నిజాయితీ గల అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు, కాంగ్రెస్ మద్దతిస్తున్న అభ్యర్థుల వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెస్ నాయకులపై పార్టీ పరంగా చర్యలు ఉంటాయనీ బీసీ సెల్ నాయకుడు గోటికార్ కిషన్ జీ తెలిపారు.

## నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోంది



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) డిసెంబర్ 5.(నినాదం):** జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎటువంటి అంతరాయాలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం బైంసా మండలం మాటేగాం గ్రామంలోని నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూడవ దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో మాట్లాడారు. బ్యాంకు ఖాతాల తెరవడంలోనూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలోనూ, అలాగే నామినేషన్ కేంద్రాల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా ఫీల్డ్ స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ పత్రాలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, నిబంధనల ప్రకారం నమోదులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎక్కడైనా చిన్న సమస్య వెలుగు చూసినా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల
# మొదటి రాండమైజేషన్ పూర్తి




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం):**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ సమక్షంలో పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలలో నిర్వహించనున్న సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నికల కొరకు పోలింగ్, అదనపు పోలింగ్ అధికారుల ల్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ అధికారులను కేటాయించడం జరిగిందని, జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ఎన్.ఐ.సి. ఇంచార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి గ్రామ 4 వార్డు ఏకగ్రీవం

**మంథని డిసెంబర్ 5 (నినాదం):**
ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామపంచాయతీ 4వ. వార్డు సభ్యురాలుగా ఉప్పు సుజాత రమేష్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.బుధ వారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం గ్రామపంచాయతీ 4వ వార్డు నుండి ఒకే నామినేషన్ వేయడంతో ఉప్పు సుజాత రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నం దుకు గ్రామ ప్రజలకు సహకరించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



## గోదావరిఖనిలో ఆకస్మిక వాహన తనిఖీలు
### -బ్లాక్ డే నేపథ్యంలో ముందస్తు చర్యలు



**గోదావరిఖని, డిసెంబర్ 5 (నినాదం):** బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో శాంతిభద్రత పరిరక్షణకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్, 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్టాండ్ ఏరియాలో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు.ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ప్రయాణికుల వివరాలు సేకరించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మసీదులు, ప్రధాన జంక్షన్లు, కాలనీల వద్ద కఠిన నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.శాంతిభద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూకోల్ట్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 5.(నినాదం):**
నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 31 డిసెంబర్ 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. నిషేదిత



ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

# మంత్రిగారు.. కరుణించరూ!

### దివ్యాంగుని ఆవేదన

**ధర్మపురి, ప్రతినిధి, డిసెంబరు5 (నినాదం):**
అరుదైన వ్యాధితో బాధ పడుతున్న ప్పటికి చదువుమీద మమకారం వీడలేదు అతనికి. తల్లితండ్రుల సహకారంతో పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసి, ఇంటర్మీడియట్ పూర్తి చేసాడు. అక్కడితో ఆగకుండా ధర్మపురి పట్టణం లోని ఒక ప్రైవేట్ కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ ప్రభుత్వ సహాయానికి ఎదురు చూస్తున్న ఓ వికలాంగుని కృషి పట్టుదల పై నినాదం ప్రత్యేక కథనం. ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో పేద కుటుంబంలో సంబెట శంకర్ – కళ దంపతులకు జన్మించిన ఏకైక సంతానం సంబెట శివకుమార్. శివ కుమార్ ఆరేళ్ల వయసులోండగా డ్యూషన్ మస్కులర్ డిస్ట్రోఫీ (కండరాల బలహీనత)అరుదైన వ్యాధికి గురినాడు. తండ్రి శంకర్ మంగలి వృత్తి చేసుకుంటూ కుటుంబ పోషణ సాగిస్తున్నాడు. చిన్ననాటి నుండే చదువుపట్ల మక్కువ కలిగిన శివకుమార్ తన అంగవైకల్యం అడ్డురాకుండా తల్లితండ్రులు అండగా



ఉంటున్నారు.కమలాపూర్ గ్రామం నుండి ధర్మపురి పట్టణానికి తండ్రి సహాయంతో వచ్చి ఇంగ్లీష్ మీడియం లో పాఠశాల విద్యని పూర్తి చేశాడు.అంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ పూర్తి చేసుకొని ప్రస్తుతం డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న శివకుమార్ అటు ఆరోగ్య పరంగా ఇబ్బంది పడినప్పటికీ ఇటు చదువుకోవటం కోసం ఆరాటపడుతున్నాడు.ప్రతి రోజు కమలాపూర్ గ్రామం నుండి తండ్రి తన ద్విచక్ర వాహనం మీద కాలేజీకి తీసుకరావటం, తీసుక పోవటం జరుగుతోంది. కులవృత్తిని మాత్రమే నమ్ముకున్న శంకర్ ఇటు కొడుకును కాలేజీకి తీసుక రావటం తీసుకపోవటంలోనే సమయం అంత గడిచి పోతుంది .దీనితో కుటుంబపోషణ భారంగా మారింది. గత ప్రభుత్వం హయాం లో సహాయం కోసం ప్రతిపాదనలు పంపామని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మీసేవ కేంద్రం ద్వారా కూడా సంబంధిత శాఖ కు అప్లికేషన్ సమర్పించినట్లు శంకర్ తెలిపారు. శివకుమార్ పరిస్తితి తెలుసుకున్న ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ కొంత కాలం క్రితం ఒక బ్యాటరీ సైకిల్ ఇప్పించారు. కానీ అది పూర్తి స్థాయిలో పనిచేయక పోవటం మూలాన తిరిగి తండ్రి మీదనే ఆధారపడవలసిన పరిస్తితి నెలకొంది. ప్రభుత్వం తమ దీనమైన పరిస్థితిని అర్థం చేసుకోవాలని,తమ కొడుకుకు ఆరోగ్య పరంగా సహాయాన్ని అందించాలని శంకర్ దంపతులు వేడుకుంటున్నారు.వికలాంగులకు దివ్యాంగులకు ఎన్నో పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పటికీ అవి అర్హులకు అందుబాటులోకి రావటం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వం తమ దీనమైన పరిస్థితిని అర్థం చేసుకోవాలని,తమ కొడుకుకు ఆరోగ్య పరంగా, ఉన్నతవిద్యను అభ్యసించడం కోసం తనకు తాను గా కాలేజీకి వెళ్ళటానికి ఉపయోగ పడే విధంగా ఒక కొత్త బ్యాటరీ సైకిల్ కానీ ఇతర సదుపాయ సహకారం అందించాలని శంకర్ దంపతులు వేడుకుంటున్నారు. స్థానిక నాయకుల ద్వారా తనకొడుకు పరిస్తితిపై మంత్రి ని కలిసి సమస్యను వెల్లడించామని, అయినప్పటికీ అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందలేదని వాపోయారు. ప్రజల పక్షంలో ప్రజలకు అందుబాటులో ఉండే సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి ఇప్పుడైనా తన కొడుకు శివకుమార్ కు తగిన న్యాయం చేయాలని శంకర్ దంపతులు వేడుకుంటున్నారు

## శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రధానం





**గోదావరిఖని, డిసెంబర్ 5 (నినాదం):**
గోదావరిఖని జవహర్ నగర్ లోని టి.టి.సి. లో సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ హాజరై 12 రోజుల పాటు వాల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణ పొందిన 54మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోషం,సీఎంఓ ఏఐ వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల శ్రీనివాస్,ఎస్ ఓ టు జి ఎం కె.చంద్రశేఖర్,పర్సనల్ మేనేజర్ఎం.రవీందర్ రెడ్డి,సీనియర్ పిఓ జి.హనుమంత్ రావు,వోల్వో ఎస్ ఎస్ సి మేనేజర్ హరి బాబు,టిటిసి మేనేజర్ ఎం.అశోక్ రావు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి



**మంథని, డిసెంబర్-05 (నినాదం):**
గ్రామ పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఆయన మొదటి విడత పోలింగ్ జరిగే కమాన్ పూర్ , రామగిరి మంథని ,ముత్తారం, శ్రీరాంపూర్ మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల, రిసెప్షన్ సెంటర్లో వద్ద ఏర్పాట్లు పై పలు కీలక సూచనలు చేశారు. అనంతరం మంథని పట్టణంలోని శ్రీపాద మార్గ్ 4 లైన్ విస్తరణ పనుల కోసం అలైన్మెంట్ ను కలెక్టర్ పరిశీలించి ట్రెంచ్ కట్టింగ్ పనులు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వింటే మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జడ్పీ సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## భైంసా కీలక ప్రదేశాల్లో భద్రత ఏర్పాట్లను సమీక్షించిన ఎస్‌డిపిఓ రాజేష్ మీనా



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 5.(నినాదం)**
శుక్రవారం భైంసా నూతన SDPO గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా, భైంసా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి సిబ్బందితో సమావేశమై డ్యూటీ నిర్వహణపై అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను ఇచ్చారు. పోలీసు సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా, చురుకుగా పనిచేయాలని సూచించారు. తర్వాత భైంసా పట్టణంలో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలైన కోతి దేవుని ఆలయం, పంజేషా మసీదు, జుల్ఫికార్ మసీదులను స్వయంగా సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లు, ప్రజా విభాగాల రద్దీ, శాంతిభద్రతల పరిస్థితులను సమీక్షించారు. అవసరమైన చోట మరింత బలగాలను మోహరించడం, సీసీ కెమెరాల పర్యవేక్షణను బలపరచడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అలాగే భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న భైంసా కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులకు సూచించారు. భైంసా పట్టణంలో శాంతిభద్రతలను మరింత బలపరచడం, ప్రజలు నిరభ్యంతరంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటామని రాజేష్ మీనా గారు తెలిపారు

# గోదావరిఖనిలో డీ.ఎం.హెచ్.ఓ. ఆకస్మిక తనిఖీలు

**గోదావరిఖని, డిసెంబర్ 5 (నినాదం):** గోదావరి ఖనిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ శుక్రవారం సందర్శించారు. నమోదు పునరుద్ధరణకు దరఖాస్తు చేసిన ఆసుపత్రులను,పరీక్ష కేంద్రాల్లో ఫారం,ఎఫ్ సహా రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం డా. వాణిశ్రీ మాట్లాడుతూ.. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధమని, ఆడ,మగ పిల్లలందిరూ సమానమే అనే భావన ప్రజల్లో పెరగాలని స్పష్టం చేశారు.తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలోని నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణ విభాగాన్ని



పరిశీలించారు. నవజాత శిశువుల మరణాల్ని తగ్గించడం ప్రధాన లక్ష్యమని, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. శిశు సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డా. బి. శ్రీరాములు, డా. లక్ష్మీ భవానీ, ప్రచార శాఖ ఉపాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు



**కాగజ్ నగర్ డిసెంబర్ 5(నినాదం):**
కాగజ్ నగర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవేర్నెస్ కార్యక్రమం కాగజ్ నగర్ డి ఎస్ పి వహీయుద్దీన్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాలపై వివరిస్తూ సీనియర్ సిటిజన్లు లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న సైబర్ మోసాలపై యూపీఐ క్యూఆర్ కోడ్ ఫిషింగ్ లింకులు ఫే కస్టమర్ కేర్ నెంబర్ నుండి సోషల్ మీడియా అకౌంట్లు హ్యాకింగ్ ప్రమాదాల వంటి అంశాలపై అవగాహన సదస్సు కల్పించారు ఎవరికైనా మేము వలన బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాం మీ నెంబర్ కు ఓటిపి వచ్చింది వివరాలు తెలపండి అని సంబంధిత అనుమానస్పద వ్యక్తులు వివరాలు తెలపాలని చెప్పినచో ఓటీపీలు తెలుపవద్దని క్యూఆర్ కోడ్ లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు ఎవరికైనా సైబర్ మోసం జరిగిందని తెలిసిన వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు సమాజంలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ టౌన్ పోలీసులు పాల్గొన్నారు

## కాలుష్య కాసారం నుండి జవహర్‌నగర్
# పరిసర ప్రాంతాలను పరిరక్షించండి

**పార్లమెంట్‌లో డంపింగ్ సమస్యపై ఎలుగెత్తిన ఎంపీ ఈటెల**





**జవహర్ నగర్, డిసెంబర్ 5 (నినాదం):** కాలుష్య కాసారం నుండి జవహర్ నగర్ ప్రజలతోపాటు చుట్టుపక్కల 12 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలను రక్షించాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పార్లమెంటులో ఎలిగెత్తారు. ఢిల్లీలో జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల సందరరేగా లోక్ సభ ప్యానెల్ చైర్ పర్సన్ దిలీప్ సైకియా అనుమతితో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, 40 లక్షల ఓటర్లతో 70 లక్షల జనాభా కలిగిన మల్కాజ్గిరి పార్లమెంటులోని జవహర్ నగర్ లో 40 ఏళ్ల కిందట డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారని అప్పుడు ఒకటి రెండు చెత్త వాహనాలు వచ్చి చెత్త వేసేవని కానీ నేడు 10,000 టన్నుల చెత్తను ఒకేచోట వేస్తున్నారని దీని ప్రభావంతో చుట్టుపక్కల 30 కిలోమీటర్లు నివసిస్తున్న జనావా సాలపై లక్షల మంది ప్రజలు డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాస వల్ల కీటకాల వల్ల చాలా ఇబ్బంది పడుతూ అనారోగ్య సమస్యలతో సతమతోమవుతుంటే తెలంగాణ ప్రభుత్వము అవేవీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. ఒకే చోట ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఉండొద్దని 1.5 కోట్ల జనాభా ఉన్న హైదరాబాదు మహా నగరంలో నాలుగు మూలల డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు చేయాలని 2017 సంవత్సరంలో నే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పునిచ్చిందని ఆయనా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం చూప లేదన్నారు. ఇప్పటికైనా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని డంపింగ్ యార్డ్ ఒకే స్థలం వద్ద ఉండకుండా నగరానికి దూరాన మినీ డంపింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీనివల్ల పర్యావరణ కాలుష్యం తగ్గటంతో పాటు జవహర్ నగర్ కు, జవహర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాలకు ఈ పర్యావరణ కాలుష్య బాధ తప్పుతుందని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల గాలి కలుషితం, నీరు కలుషితం, వాయువులు కలుషితం చివరకు పర్యావరణమే కలుషితం అయిపోయాయని తద్వారా ప్రజలకు రోగాలు, చర్మ సమస్యలు, వాయు కాలుష్య సమస్యలు, తద్వారా మానసిక సమస్యలు తలెత్తి దీరకాలిక అనారోగ్యాలకు బలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు అయ్యేటట్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కేంద్ర పర్యావరణ శాఖ తక్షణమే కల్పించుకొని డంపింగ్ సమస్య నుండి వీలైనంత త్వరగా జవహర్ నగర్ ప్రజలను వారితోపాటు డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల బాధిత ప్రాంతాలను ఆదుకొని ప్రత్యేక ప్యాకేజీ ద్వారా వారి బాగోగులు చూసుకొని నివారణ చర్యలు చేపట్టాలని విన్నవించారు.

# కాంగ్రెస్ నేత సత్యశీలారెడ్డిపై ఎన్నికల పరిశీలకుడికి ఫిర్యాదు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 5(నినాదం) :** గోపాల్ పేట మండల కాంగ్రెస్ నేత సత్యశీలారెడ్డి తన భర్తకు ఫోన్ చేసి ఎన్నికల బరి నుండి తప్పుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీలో చేరాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని బీఆర్ఎస్ బలపరిచిన గోపాల్ పేట సర్పంచ్ అభ్యర్థి కర్రోళ్ళ స్వప్న జిల్లా ఎన్నికల పరిశీలకులు మల్లయ్య బట్టుకు ఫిర్యాదు చేసింది. శుక్రవారం ఆమె బీఆర్ఎస్ జిల్లా నాయకులతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు మల్లయ్య బట్టును కలిశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ సర్పంచు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నామీద, నా కుటుంబంపై వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. కర్రోళ్ళ భాస్కర్ సతీమణిగా గోపాల్ పేట సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానంలో ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేస్తున్నానని, ఒక దళిత మహిళగా, విద్యాధికురాలిగా గ్రామస్తుల ప్రోదలేంతో పోటీలో ఉన్నానని చెప్పారు. ఈ ఎన్నికలు పార్టీరహితంగా జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే ప్రోదలేంతో వారి అనుచరుడైన కాంగ్రెస్ నేత సత్యశీలారెడ్డి నా భర్తకు ఫోన్ చేసి ఎన్నికల బరినుండి తప్పుకోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. అంతే కాకుండా నా భర్త కర్రోళ్ళ భాస్కర్ ఎలక్ట్రిసిటీ సంస్థ (హైదరాబాద్ ) లో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడని చెప్పారు. అతనిపై ఒత్తిడి తెచ్చి మానసికంగా వేధిస్తున్నారని, లేనిపోని ఆరోపణలు చేస్తూ పైఅధికారులకు ఫిర్యాదు చేశారని అన్నారు. మా స్వగ్రామమైన గోపాల్ పేటలో తిరగరాదని నిబంధన పెట్టి హింసకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి పార్టీ రహితంగా జరిగే ఎన్నికలో జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నన్ను నా కుటుంబ సభ్యులను ఒత్తిడి చేస్తూ మానసికంగా ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సత్యశీలారెడ్డి గురి చేస్తున్నడని చెప్పారు. అతనిపై చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ వైస్ చైర్మన్ కర్రె స్వామి, పెద్దింటి వెంకటేష్, మాణిక్యం, నాయకులు వేణుగోపాల్, గులాం ఖాదర్ ఖాన్, స్టార్ రహీం, నీలస్వామి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, ఆరిఫ్, మహేశ్వర్ రెడ్డి, ఖాదర్, ఆలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**ఎంవీ సుబ్బారావు స్మారక క్రీడోత్సవాల ముగింపులో ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 5 (నినాదం) :** ఎంవీ సుబ్బారావు స్మార కంగా నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల మహోత్సవ ముగింపు సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధన్‌పాల్ సూర్యనారాయణ విజేతలైన క్రీడాకారులకు పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందరరేగాఎమ్మెల్యే మాట్లాడుతూ "పాఠశాల దశలో క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు. జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారుల్లోని ప్రతిభ దేశ భవిష్యత్తుకు పునాదులు " అని తెలిపారు. గతంలో కలెక్టరేట్ గ్రౌండ్ ని కమర్షియల్ టైపులో మార్చాలని చాలా ప్రయత్నాలు జరిగాయని, వాటిని అడ్డుకొని ఇప్పుడు మైదానాన్ని ఇలా ఉంచడంలో నా కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మన నిజామాబాద్ జిల్లాకు ఒక స్టేడియం ఖచ్చితంగా కావాలని గళం వినిపిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఈ అసోసియేషన్ వాళ్ళు ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి నా ట్రస్ట్ తరఫున ఎటువంటి సహాయ సహకారలైన అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, ట్రెజరర్ గంగ మురళి, బీజేపీ నాయకులు,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుత్బుల్లాపూర్ పరికి చెరువును పరిశీలించిన కల్వకుంట్ల కవిత

**62 ఎకరాల్లో విస్తరించి ఉండాల్సిన చెరువు సగానికి పైగా కబ్జా కావడంపై ఆందోళన**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 (నినాదం) :** మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని పరికి చెరువును కల్వకుంట్ల కవిత స్థానిక పార్టీ ముఖ్యఅన్నిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా 62 ఎకరాలలో విస్తరించి ఉన్న పరికిచెరువు ప్రస్తుతము సగానికి పైగా ఆక్రమణలకు గురి కావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ చెరువు 62 ఎకరాలు ఉంటే ప్రస్తుతం 16 ఎకరాలకు కుదించుకుపోయిందని చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో భవిష్యత్తులో బెంగళూరును తలపించేలా నీటి కష్టాలు ఎదురయితాయని పేర్కొన్నారు. చుట్టు పక్కల వాళ్లు చెరువు పరిరక్షణ కోసం ఎన్నో కేసులు పెట్టినా చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరికిచెరువు ఆక్రమణలో పొలిటికల్ మేనేజ్ మెంట్ చేస్తూ చెరువు తినేశారని దీనిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని కల్వకుంట్ల కవిత తెలిపారు. ఇక్కడ నిర్మాణంలో ఉన్న ఇళ్ల పహానీలు పరిశీలిస్తే ఎఫ్టీఎల్ లో ఉన్నట్లు చూపిస్తున్నాయన్నారు. భారీ నిర్మాణాలను ఎఫ్టీఎల్ లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. ఎఫ్టీఎల్ అని రాసి ఉన్న రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా భయం లేకుండా తొలగించిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అధికారుల పనితనాన్ని తప్పుపట్టారు. చెరువులు కుంటలు కాలువలను పరిరక్షించవలసిన హైడ్రా కమిషనర్ కచ్చితంగా దీనిపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే గతంలో టీడీపీ లో ఉండి బీఆర్ఎస్ లోకి వచ్చారు, రానున్న కాలంలో ఎ పార్టీలో కొనసాగుతారో తెలియదన్నారు. ఎమ్మెల్యే అండదండలతోనే పరికిచెరువు ఆక్రమణలకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఈ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న చాలా ఇళ్లు ఎఫ్టీఎల్ లోనే కడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైడ్రో కమిషనర్ వెంటనే స్పందించి పరికి చెరువు ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న ఇండ్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పేదవాళ్ల ఇళ్లే కాదు,ప్రభుత్వ స్థలాలు, ఎఫ్ టి ఎల్ ప్రాంతాలలో చేపడుతున్న పెద్ద వాళ్ల ఇళ్లను కూడా కూల్చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఆక్రమణలకు గురి అవుతున్న పరికి చెరువును హైడ్రా కమిషనర్ కాపాడాలని కోరారు. అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియాతో ఎందుకు అంత అవగాహనతో ఇచ్చి పుచ్చుకునే ధోరణి అవాలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరికిచెరువును పరిరక్షించుటలో ముందుంటానని భరోసా ఇచ్చారు.



# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో




'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. 'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.

## జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్ ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యా యంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కు తున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది. మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు. ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

NINADAM CINEMA

## తేరే ఇష్క్‌మే తెలుగు ట్రైలర్ విడుదల





కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# పుష్ప-2 విడుదలకు ఏడాది

**ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్**

**విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ**




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు. 'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు.


## ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

**త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి**




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీ వుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవ సరపు ఊహాగా నాలకు తెరదించారు. సైక్ సిద్ధార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్




అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్‌లో అఖండ 2కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయిం చారు. చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు ఈ వారం దొరకవు. ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి. ఇప్పుడు ఆ స్క్రీన్స్ లో కొన్ని షోస్ అయిన తిరిగి అఖండ2 కు కేటాయించడం అనేది డిస్ట్రిబ్యూటర్స్ కు కష్టతరమైన పని అవుతుంది. అక్కడి డిస్ట్రిబ్యూ ట్రర్స్ సజావుగా విడుదల చేయాలనుకుంటే సినిమాను ఒక వారం వాయిదా వేయాలి. వారికీ అదే బెస్ట్ ఛాయిస్‌గా కనిపిస్తోంది. ఒకవేళ ఓవర్సీస్ ను కాదని ఇండియా వారీగా రిలీజ్ చేస్తారా అంటే అది అసలు జరగని పని. సో ఇప్పుడు మేకర్స్ కు ఉన్న బెస్ట్ డేట్ అంటే డిసెంబర్ 12. ఆ డేట్ మిస్ అయితే డిసెంబర్ 19 నుండి 'అవతార్: అండ్ యాష్' థియేటర్లలోకి వస్తుంది. అప్పుడు అఖండ 2కి ఓవరీస్ లో తగిన స్క్రీన్‌లను పొందడం పంపిణీదారులకు కష్టమైన పని అవుతుంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787